

మెహెరాబాద్‌లో తెలుగువారి కోసం ప్రత్యేకంగా నిర్మించుకున్న విశ్రాంతి గృహన్ని ట్రస్టు చైర్మన్ భావూ కల్చూరీ మార్చి 15న ప్రారంభించారు. ఇది వేసవిలో బాబా ప్రేమికులకు చక్కని ఆశ్రయం. గతంలో వేసవి సెలవల్లో ఎవరైనా మెహెరాబాద్ వెళ్ళితే అక్కడ  బస ఏర్పాట్లు అంతంత మాత్రమే వుండేది. ప్రస్తుతం ఆ సంకటం లేదు.

కాగా, ఎన్నో ఆటుపోట్లును ఎదురొడ్డి,  సరైన సమయానికి నిర్మాణాన్ని పూర్తిచేసిన కార్యదర్శి యాతం సుబ్రహ్మణ్యేశ్వరరావు అభినందనీయులు.  ఐతే, పూర్తిస్థాయి పనులు ఇంకా  జరగాల్సివుంది. అందుకు మరో పది లక్షలు అవసరమౌతుంది. బాబా ప్రేమికులు ఈ విషయంలో తగిన చొరవ చూపాలి. పలువురు ముందుకు రావాలి....

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310  Postal Concession: R&D/ RNP/789/2009-11, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి : 8  సంచిక: 01  హైదరాబాద్  2009 ఏప్రిల్  పేజీలు: 40

**Please visit : www.srimeherbaba.com**  వార్షిక సభ్యత్వం : **రూ.100/-**



# భైరమంగళలో

కర్ణాటకలోని భైరమంగళలో ఇటీవల నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవం-రెండ్రోజుల ప్రేమిక సహవాస్ మే 9, 10 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ వి. దేవారావు ఒక ప్రకటనలో తెలిపారు. మే 9, శనివారం ఉదయం 8 గంటల నుండి మే 10 ఆదివారం సాయంత్రం 3 గంటల దాకా పలు విశేష కార్యక్రమాలు, అవతారుని సందేశాలపై ప్రసంగములు ఏర్పాటుచేసినట్లు శ్రీ దేవారావు అన్నారు.

మరిన్ని వివరాలకు శ్రీ దేవారావు, అబ్బనకుప్పి గ్రామం, బిడదిహుబ్లి, రమణగారం తాలూకా, ఇట్టమాడు పోస్ట్,- 562109, కర్ణాటక. ఫోన్- 080-27202390, మొబైల్- 09880311569 సంప్రదించగలరు.

# ఖమ్మం సెంటరు 46వ వార్షికోత్సవము

ఖమ్మం సెంటరు 46వ వార్షికోత్సవం సందర్భంగా 26.04.2009 ఆదివారం అవతార్ మెహెర్‌బాబా సెంటరు, గుట్టలబజారు-జహీర్‌పుర (ఇ.నెం.3-9-91/3) "ప్రేమికసహవాస్" ఏర్పాటు చేసినట్లు మెహెర్‌బాబా ప్రేమికులు ఈ కార్యక్రమములో పాల్గొని అవతార్ మెహెర్‌బాబా ప్రేమాశీస్సులు పొందగలరని శ్రీ రామచంద్రయ్య, కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# కామారెడ్డి సెంటర్ వార్షికోత్సవము

అవతార్ మెహెర్‌బాబా ప్రేమాలయము కామారెడ్డి 24వ వార్షికోత్సవము **1.05.2009న** జరుపుకొంటున్నట్లు, ముఖ్య అతిథిగా శ్రీ బి. రామక్రిష్ణయ్య హాజరవుతున్నారని, రాష్ట్రంలో గల అన్ని బాబా సెంటర్‌ల ప్రేమికులు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని, కామారెడ్డి బాబా సెంటర్ ప్రేమికులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మెగా డైరక్టరీ

రాష్ట్రంలో గల పలు అవతార్ మెహెర్‌బాబా సెంటర్ల అధ్యక్షులు, కార్యదర్శుల అడ్రస్సులతో కూడిన **'మెగా డైరక్టరీ'** అచ్చుపనులు పూర్తయి త్వరలో విడుదల కానుందని ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన బాబా ప్రేమికులు శ్రీ బి.క్రిష్ణయ్య, హైదరాబాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మెహెరుని సేవలో తనకు సహకరించిన బాబా సెంటర్ల నిర్వాహకులందరికీ కృతజ్ఞతలు, **'ఉగాది'** శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు.





## 1965లో బాబావారిచ్చిన జన్మదినోత్సవ సందేశం

మీపై నేనుంచిన నమ్మకానికి తగినట్లుగా, నన్ను మనస్ఫూర్తిగా నిత్యం స్మరించండి. మీ సహచరనిగా నిత్యం గుర్తుంచుకోండి. భగవదన్వేషణా మార్గంకు సంబందించిన అనేక మాటలు ఎలాంటివంటే గ్రుడ్డివానికి దారి చూపడానికై అతనిచేతిలో వుంచిన లాంతర లాంటిది. గ్రుడ్డివానికి తోడుకావాలి. అలాగే, భగవదన్వేషకునికి సహాయం కావాలి. నీవు నిత్యం ద్వేషించేవానిని ప్రేమించండి. అలాచేస్తే, మీరు నన్ను ప్రేమించినట్లే. నీవు ప్రేమించలేనివాడిని అక్కున తీసుకోండి. అది నన్ను ప్రేమించినట్లేనని మెహెర్‌బాబా అన్నారు.

గౌరవ సంపాదకులు
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**krishnanandm@yahoo.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | సమీర్ దిల్‌జాన్ | 6-14 |
| 3. | శ్యామ్ కేరేవాలా | 16-19 |
| 4. | లార్డ్ మెహెర్ | 20-24 |
| 5. | ఆంధ్రా సెంటర్ అధ్యక్షులు | 25 |
| 6. | బాటసారులు | 26-27 |
| 7. | మల్లాది గోపాలకృష్ణమూర్తి | 28 |
| 8. | కొవ్వూరు సహవాస్ | 29-31 |
| 9. | మా మాటలు | 32-33 |
| 10. | సద్గురువు | 34-36 |
| 11. | అవతారుని జన్మస్థానం | 37-38 |
| 12. | జీవిత సభ్యులు | 39 |


### మనవి

మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. మీకు 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.

Please visit : www.srimeherbaba.com

# విశ్వప్రేమ ఉత్సవం - హమీర్‌పూర్‌లో

అవతార్ మెహెర్‌బాబా హమీర్‌పూర్ నందు ఇచ్చిన ప్రధమ పావన దర్శన జ్ఞాపకాల విశ్వప్రేమ ఉత్సవం మెహెర్‌పురి - హమీర్‌పూర్‌లో 2009 నవంబర్ 17,18,19 తేదీలలో ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు ఒక ఆహ్వానం తెలిపారు. కాగా, అవతార్ ధామ్- ఇంగోటా, (20 నవంబర్ 2009), మెహెర్‌వాన్‌ధామ్- మౌదహా (21 నవంబర్ 2009), మెహెర్ ఆస్థానా - (మహేవా) (22, 23 నవంబర్ 2009), మెహెర్‌ధామ్ - నౌరంగా (25,26 నవంబర్ 2009)లలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కరీంనగర్ జిల్లా - తెట్టెకుంటలో

2009 జూన్ 13,14, తేదీలలో కరీంనగర్ జిల్లా తెట్టకుంట అగ్రహారంలో గల అవతార్ మెహెర్‌బాబా సెంటర్- **అపర మెహెరాబాద్-** 7వ వార్షికోత్సవం మరియు అంతర్జాతీయ అవతార్ ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు డి. ప్రభాకర్ రావు, ఛైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనగోరు బాబా ప్రేమికులు తమ వివరాలు ఏప్రిల్ 10లోగా D. Prabhakar Rao, Chairman, Avatar Meher Baba Charitable Trust (Temple) , H.No.3-8-72/2/A/1, Mehernagar, Shanthinagar Road, SIRCILLA, KARIMNAGAR, Cell: 9396931448, 9441865485 కు పంపవల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# స్టిక్కర్

**మెహెర్‌బాబా పత్రిక 8వ వార్షికోత్సవం సందర్భంగా అందమైన అవతారుని చిత్రం- 'స్టిక్కర్' - ఈ సంచికతో పంపుతున్నాము. పరిశీలించగలరు.**

**కాగా, వొక్కొక్క స్టిక్కర్ ఖరీదు ఎంతవుతుందనుకున్నారు? అది స్టిక్కరు సైజునుబట్టి వుంటుంది. ఈ పుస్తకంతో ప్రస్తుతం ఇచ్చినదాని ఖరీదు వొక రూపాయిన్నరకన్నా తక్కువే. ఈ రేటు రాష్ట్రంలో ఎక్కడైనా దాదాపు ఇంతే వుంటుంది. మీ పర్సు సహకరించినప్పుడు మీరూ వో మారు అలోచించండి. సెలవ్ !!**

**- ఎడిటర్**





సంపాదకీయం

# తొమ్మిదవ ఏట

**నేనెప్పుడూ మౌనంగాలేను. అయినా నేను మాట్లాడనిది ఎప్పుడు అని మెహెర్‌బాబా అడిగారు వొకసారి. హృదయాలని తట్టి లేపడమే నా పని అన్నారు ఇంకోసారి.** అందుకనే చాలామంది అంటారు కదా మెహెర్‌బాబాకి మరో వివేకానందుడితో పనిలేదని. నిజమే కదూ! మరి అయితే, బాబా నామవ్యాప్తికి ప్రయత్నిస్తున్న పత్రికల మాట ఏమిటి? మెహెర్‌బాబా పత్రిక ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ఈ ప్రశ్న వో **సదుకు**లా కనిపిస్తోంది. బాబావారి ప్రేమ సందేశాన్ని అందరికీ అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో దశిక ప్రసాదరావుగారు

'**మెహెర్ సందేశ్**ని స్థాపించారు. దరిమిలా పత్రిక పేరు **మెహెర్‌బాబా**గా మారిన సంగతి పాఠకులకు తెలుసు. ఆంధ్రా సెంటర్ ఆధ్వర్యంలో **అవతార్ మెహెర్** నిరాఘాటంగా వెలువడుతున్నా, స్వామి సత్య ప్రకాశ్ వంటి ఉద్ధండులు కొత్త పత్రికలతో ప్రేమికుల ముందుకువచ్చారు.

నిట్ట భీమశంకరంగారి సంపాదకీయంలో మెహెర్ జ్యోతి తనకంటూ వో ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకుంది. కొత్త రచయితలను బాబా లోకానికి పరిచయంచేసింది. దక్షిణాదిన ఇంగ్లీషులో **- దివ్యవాణి మాసపత్రిక నడిపిన ఘనత తెలుగువారిదే.** బాలనాటు వంటి ప్రముఖుల రచనలకు వేదిక ఆ పత్రిక. ఇంతకీ చెప్పేది ఏమిటంటే, బాబా ప్రేమామృతధారలని నలుగురికీ పంచే ప్రయత్నం ఇప్పటిది కాదు. ఇందుకు స్పూర్తి బాబావారినుంచే లభించిందని. **వినుమా! కొత్త మానవాళి !!** అన్న పుస్తకంలో డాన్ స్టీవెన్స్ అంటారు కదా మన ప్రతి పనికీ బాబా నుంచి లభించే స్పూర్తే కారణమని.మెహెరుని ఆశీస్సులు, ప్రేమవల్లనే మా ఈ యాత్ర సాఫీగా జరుగుతోంది. పాఠకలోకం మెప్పు, అండ లభిస్తున్నాయి. ఈ వార్షికోత్సవ శుభవేళ, పాఠకులు ప్రతి వొక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక జైబాబా చెప్తున్నాం.

తెనుగునాడు బాబా ప్రేమికులకి కొదవలేదు. ప్రతిరోజూ ఎందరో బాబా పరిధిలోకి వస్తున్నారు. జన్మ ధన్యం చేసుకుంటున్నారు. కొత్తవారికి

సరికొత్తవారికీ బాబా సందేశాలు చేరాలి. ఇందుకోసం మనమంతా ప్రయత్నించాలి. ఇది మన కర్తవ్యం. మన ధర్మం. ఈ కర్తవ్య సిద్ధికి

మెహెర్‌బాబా పత్రికను వొక సాధనమౌతుందని ఆశిస్తున్నాం. పాఠకులు పత్రికను నలుగురితో పంచుకోండి.

బాబా మౌనవాణిని నేల నాలుగుచెరుగులా వ్యాపింపచేయండి. జై మెహెర్‌బాబా.....

# సమీర్ దిల్‌జాన్



మెహెర్‌బాబా సాహిత్యం ఇంగ్లీషులో ఎక్కువగా లభిస్తుంది. కొన్ని వేల పుటలలో అవతారుని సందేశాలు ఇంగ్లీషులో వున్నాయి. అందులో కొంతమేర– సగభాగం కన్నా తక్కువలో తెలుగులో పలు ప్రచురణలు లభిస్తున్నాయి. ఐతే, ఆ మాటకొస్తే భారతీయ భాషల్లోకల్లా ప్రధానమైన హిందీలో బాబావారి ప్రచురణలు చాలా తక్కువగా వున్నాయని లక్నో సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ సమీర్ దిల్‌జాన్‌గారి అభిప్రాయం. ఆలోటును భర్తీచేయాలనే ఉద్దేశ్యంతో మెహెరుని ప్రచురణలు కొన్నింటిని హిందీలోకి అనువాద ప్రక్రియ చేపట్టామని సమీర్ చెప్పారు. ఇందుకోసమన్నట్లు AMB Cosmic Foundation పేరిట ఒక సంస్థను నెలకొల్పామని ఆయన అన్నారు. యిప్పటివరకూ

1)Ancient one - by Eruch

2) Rustum Falhati's - Real Treasure Vol. 1&2 ప్రచురించామన్నారు.

అలాగే, 1) The Avatar- by Jean Andreal

2) Conversation with Awakener - Bal Natu

అనువాద ప్రక్రియలో వున్నాయని తెలిపారు.

కాగా, సమీర్ దిల్‌జాన్ మెహెరాబాద్‌కు ఇటీవల గత కొద్దికాలంగా రెగ్యులర్ వస్తున్నానన్నారు. ఏడాదిలో కనీసం రెండు మూడుసార్లు వస్తూ– వచ్చినప్పుడల్లా రెండుమూడువారాలు మెహెరాబాద్‌లో బస చేస్తున్నానన్నారు.

ఆ అవకాశం యిప్పుడే లభించిందన్నారు.

గతంలో బాబా దగ్గరకి రావాలంటే పూనేదాకా విమానంలో వచ్చి, అక్కడ్నుంచి మెహెరాబాద్ సమాధి దగ్గరకి కార్లోవచ్చి కేవలం పది పదిహేను నిముషాలు గడిపి తిరుగుప్రయాణానికై వెళ్ళి పోయేవాడినన్నారు.





టైం ఉండేది కాదు. చాలా బిజీగా వుండేది నా షెడ్యూలు.

అలా రెండు క్షణాలు బాబా సమాధి దగ్గర గడపటం ద్వారా మెహెర్‌బాబాకి నేనే ఏదో సహాయపడుతున్నట్లు భావించేవాడిని.

ఈ రోజున ఆ పరిస్థితి లేదులేండి అంటూ శ్రీ సమీర్ తనగురించి ఎన్నోవిషయాలు చెప్పుకొచ్చారు.

జనవరి 30–31లలో జరిగే అమరతిథి హడావిడిలో కాకుండా విడిరోజుల్లో మెహెరాబాద్‌కు వెళ్ళిన వారు, సమీర్‌గారిని తప్పక చూసేవుంటారు. ఆయన్ని ఒక్కసారి చూస్తే– గుర్తుండే వ్యక్తిత్వంతో పాటు వారి నిండైన విగ్రహం, ముఖవర్చస్సు బుర్రమీసాలు– సాంప్రదాయ ఉత్తరాది లాల్చీ పంచకట్టు చేతిలో పొన్నుకర్రతో ఒకసారి ఆయన్ని చూసినవాళ్ళు ఉత్తరాదివాడైనా బాగా పరియమున్న తెలుగు వానిలా అగుపిస్తారు.

ఇటీవల 44వ అమరతిథిలో మెహెరాబాద్‌లో మెహెర్‌బాబా పాఠకుల కోసం వారిని కల్సి మాట్లాడ్డం జరిగింది. శ్రీ సమీర్ బాబాప్రేమలో – సేవలో తన గురించి చెప్పిన వైనం– ఇకపై అంతా ఆయన మాటల్లోనే దయచేసి పరిశీలించండి!!

ఆపై స్పందించగలరు.!! !!!

భగవంతుడంటే ఎవరు? మనందరకూ తెల్సినంత వరకూ రాముడు, కృష్ణుడు– ఇలా కొందర్ని మాత్రమే దేవుడిగా నమ్మగలం!!

కానీ, ఒక బ్రతికున్న వ్యక్తిని పట్టుకుని ఆతనే భగవంతుడంటే– నా తొలిరోజుల్లో కొంతమందిలాగా నేనూ నమ్మలేకపోయాను.

కానీ నేనేం చేయగలను. నా తల్లితండ్రులు మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారునిగానమ్మి– ఆరాధిస్తున్నారు. అది 1960వ దశకం నాటి మాట. ఆ రోజుల్లో – ఇప్పటిలా– తండ్రికి ఎదురుగా మాట్లాడ్డానికే కాదు, నిలుచోడానికీ మాకు భయం వేసేది.

మెహెర్‌బాబా– సాక్షాత్తూ భగవంతుడు అని వారు చెప్పారు. ఆ శ్రీరాముడు, శ్రీకృష్ణుడు ఈ అవతారకాలంలో మెహెర్‌బాబాగా అవతరించారని వారు చెప్పారు.

ఆ మాటలు నాకు రుచించలేదు. నమ్మబుద్ధిపుట్టలేదు. కానీ– మనస్సులోని ఈ మాటను తేగేసి చెప్పే ధైర్యం లేదు. అందుకే– నాలో నేను చాలా మథనపడేవాడ్ని ఎవరికీ



చెప్పలేని సందిగ్ధం కూడా నాలో ఉండేది. ఉత్తరాదిన - పెద్దలు- పిన్నలు ఎవరు ఎదుటబడ్డా **రాం! రాం!** అని చెప్పుకోవడం ఓ అనవాయితీ.. అదీపోయి - **'జైబాబా'** అనమనేవారు.

**'జైబాబా'-'జైబాబా'** - అంటూ - పెద్దలు అనమన్నారని చెప్పి **జైబాబాలు** చెప్పేవాడ్ని కానీ, నాలో ఎన్నో అనుమానాలు- నివృత్తికానటువంటి ఎన్నో ఆలోచనలూ వుండేవి. పెద్దలు ఎదురైతే- **రాం-రాం** అని చెప్తూ వారికి పాదాభివందనం చేసేవాళ్ళం.

మెహెర్‌బాబా సందేశాల ప్రకారం ఎదుటివాని పాదాలు తాకితే- సంస్కారాలు అబ్బుతాయని మా తల్లితండ్రులు - పెద్దల పాదాలకు నమస్కరించడాన్నీ నిషేధించారు. ఆ మాదిరిగా పెద్దలకు ప్రణామాలు చెప్పేతీరు మా ఇంట్లో మారింది.

అప్పట్లో (1964) నాడు పద్దెనిమిదేళ్ళ వయస్సులో వున్నాను. మా నాన్న లక్నో- హైకోర్టులో న్యాయవాది. చచ్చేటంత డిసిప్లిన్, క్రమశిక్షణ ఉండేది- మా ఇంట్లో. తల్లితండ్రులపట్ల భయం- భక్తీ మెండుగానే ఉండేవి.

ఎటొచ్చీ- మెహెర్‌బాబా భగవంతుడంటేనే నాలో ఏదో అపనమ్మకం వెంటాడేది. మెహెర్‌బాబాతో మా తండ్రి **శ్రీ సమరేంద్రనాథ్ సింగ్ దిల్‌జాన్** ఉత్తరప్రత్యుత్తరాలు చేసేవారు.

నాకు భగవద్గీతలోని కొన్ని శ్లోకాలు కంఠతావచ్చు.

అందులో నన్ను బాగా ఆకర్షించింది.

**సర్వ ధర్మాని పరితగ్య మామేకం శరణం భ్రజ్**





అంటే సర్వ ధర్మాలు వదిలి నా దగ్గరకి వస్తే- నీకు మోక్షం లభిస్తుందని కదా- గీతలో శ్రీ కృష్ణుని ఉవాచ. అదేప్రకారం నా తల్లి తండ్రులు భావిస్తున్నట్లు భగవాన్ శ్రీకృష్ణుడి మాదిరి మెహెర్‌బాబాకూడా భగవంతుడైనట్లయితే, ఆయనకి ప్రధానంగా ఈ మూడు లక్షణాలు కల్గివుండాలనుకున్నాను. అవి ఏమంటే- భగవంతుడు

Omni Present, Omni Potent, Omni Scence అయిఉండాలి.

ఈ మూడు లక్షణాలు మెహెర్‌బాబాలో కనుక ఉన్నట్లయితే నేను ఆయన్ని దేముడిగా అంగీకరిస్తాను. అందుకు ఆయనికి ఒక పరీక్ష పెట్టాలనుకున్నాను.

పరీక్ష పెట్టడం అంటే ఎలా?

లక్నోలో వుండి మెహెర్‌బాబాకు పరీక్షపెట్టడం ఎలాగా? అన్న మీమాంశతో ఒక రోజున మెహెర్‌బాబాకు ఒక ఉత్తరం రాయాలని నిశ్చయించుకున్నాను.

ఆ ఉత్తరం రాసేటప్పుడు మా తండ్రిపేరు కానీ, నేను ఆయన కొడుకునని గానీ, మా ఇంటి అడ్రస్సుకానీ ఎక్కడా తెలియకుండా జాగ్రత్తపడాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే- మెహెర్‌బాబాకు మా తండ్రి పేరు - పూర్తి అడ్రస్సు వారికి తెలుసు కాబట్టి చివరాఖరుకు మెహెర్‌బాబాకు ఒక **'ఆకాశరామన్న'** మాదిరి ఉత్తరం రాయాలనే నిర్ణయానికి వచ్చాను. నా పేరు- అడ్రస్సు పూర్తిగా మార్చేశాను. నేనెవరో, ఎక్కడ్నుంచి ఉత్తరం రాస్తున్నానో ఏమీ తెలియకుండా జాగ్రత్త పడుతూ ఒక లేఖరాసి నా అనుమానాలను నివృత్తి చేసుకోవాలనుకున్నాను.

నా పేరును **సమరేంద్రనాథ్**గా మార్చుకుని, ఉత్తరంపై అడ్రస్సు ఇలా రాసాను.

**సమరేంద్రనాద్** C/o ఉదయనాథ్ శుక్లా, న్యూ శుక్లాడిపో, అమీనాబాద్, లక్నో, ఉత్తరప్రదేశ్ అని రాసి పోస్టుచేశాను.

ఆ లేఖలో ఒక మనిషి దేవునిగా ఎలా ప్రకటించుకోగలడు?

భగవంతుడంటే త్రికాలజ్ఞాని కదా!!

దేవుడనేవాడు..Omni Present, Omni Potent, Omni Scence అయ్యుండాలి కదా!!

ఈ లక్షణాలు ఉంటేనే భగవంతునిగా నమ్మగల్గుతాం!! అందర్నీ నమ్మగలమా? అనే భావంలో ఒక ఉత్తరంరాసి, మెహెర్‌బాబా వారి అడ్రస్సుకు పోస్టు చేశాను. ఐతే, రెండు వారాలు గడిచాయి. నేనిచ్చిన పోస్టలు అడ్రస్సుకు ఒక ఉత్తరం కూడా రాలేదు. నేను

కాలేజీకి వెళ్ళేటప్పుడూ వచ్చేటప్పుడూ నేనిచ్చిన అడ్రస్సుకు ఉత్తరాలు ఏమైనా వచ్చాయా? అని అడుగుతూ వున్నాను.

అది బాబావారు ఏకాంతవాస సమయం అని తర్వాత తెలిసింది.

నా జాబుకి జవాబు రాదులే అని నిశ్చయించుకున్న తరుణంలో, ఒకరోజున కాలేజీ నుండి ఇంటికి రాగానే మా నాన్నగారు - సమీర్ - మెహెర్‌బాబావారికి నీవేమైన ఉత్తరం రాశావా? అని ప్రశ్నించారు.

నేను అవాక్కయ్యాను.

అలాంటిదేమీ లేదని బుకాయించబోయాను.

లేదు- నీవేదో లేఖరాశావు అన్నారు. అది మీకెలా తెలుసు? అన్నట్లు అనగానే, మెహెర్‌బాబా నీవురాసిన లెటర్‌కు రిప్లైయిచ్చారు. ఇదిగో చూడు- అని ఆ లేఖను నా చేతికిచ్చారు.

ఆ ఉత్తరంలోని ఫుట్‌నోట్‌లో, ఆఖరి పేరాలో బాబా భావూజీచేత హిందీలో ఇలా రాయించారు.

డియర్ సమీర్, ప్రేమతో రాసిన నీ ఉత్తరం మాకు అందినది. ఆ లేఖను చూసి బాబా చాలా సంతోషించారు.

**భవిష్యత్తులో బాబా కార్యక్రమాలు నీవు ఎన్నో చేయవల్సివుంది. కానీ- ప్రస్తుతానికి నీ చదువు సంధ్యలపై నీ టైంని కేంద్రీకరించు అని అంటూ- బాబా ప్రేమతో తన ఆశీస్సులు అందజేస్తున్నారని- భావూ కల్చూరీ చేవ్రాలు చేశారు.**

నా తల తిరిగింది. నేనొక అనామకునిగా ఆకాశరామన్న లేఖరాస్తే- నా పేరును స్పష్టంగా రాస్తూ- బాబా వారు నాకు నేరుగా- మా యింటి అడ్రస్సుకు లేఖరాయడంతో ఆయన సర్వజ్ఞతపై గురికుదిరింది. అంతక్రితం వరకూ మా తల్లితండ్రులు అవతారుని గురించి చెప్తున్న విషయాలతో క్రమేణా మెహెర్‌బాబాలో నా ఆరాధ్యదైవాన్ని దర్శించుకున్నాను. నాకు తెలియకుండానే- నేను ఆయనకు సర్వార్పితమయ్యాను.

**1965 మే 1 నుంచి 5 దాకా** గురుప్రసాద్, పూనేలో బాబాను దర్శించుకున్నాను. మా కుటుంబ సభ్యులం అందరం కల్సి బాబాను దర్శించుకున్నాం.

ఆ తర్వాత్వాత మెహెరాబాద్‌కు పలుమార్లు వచ్చాను. పూనేదాకా విమానంలో వచ్చేవాడిని. బాబా సమాధి దర్శించుకుని, 10-15 నిముషాల్లోనే తిరిగి వెళ్ళిపోయేవాడ్ని.





లక్నోలోని స్థానిక బాబా సెంటర్ నిర్వాహకులు డా॥ మెహెర్ జ్యోతి, కేశవ్‌నారాయణ్ నిగం- తదితరులు బాబావారి అమరతిథికి- మెహెరాబాద్‌కు రమ్మనమనేవారు. నా వ్యాపార లావాదేవీలతో అమరతిథికి మెహెరాబాద్ వెళ్ళడం కుదిరేదికాదు. అమరతిథికి వెళ్ళడం అసాధ్యం అన్పించేది.

బిజెనస్ పనిమీద ఎప్పుడైనా పూనే దాకా వస్తే- రెండు మూడు నిముషాలుండేలా కార్లో వచ్చి, బాబా సమాధికి దణ్ణం పెట్టుకుని వెంటనే వెనుతిరిగేవాడిని.

డా॥ మెహెర్ జ్యోతి గారు- వాళ్ళకి బాబావారి ప్రార్థనలు, విశ్వసందేశం, బాబావారి **మై విష్** - ఇలాంటివి చిన్న చిన్న కరపత్రాలు అడిగితే ప్రింటింగ్ చేయించి- వాటి ఖర్చు నేను భరించేవాడ్ని.

అదే నేను చేసే పెద్ద బాబాసేవగా భావించేవాడ్ని.

నా వ్యాపారం ఏమంటే

Manufacturing of DNA/RNA for Genetic Engineering - ఎక్స్‌పోర్టు వ్యాపారం.

నా పార్ట్‌నర్ ఒక సైంటిస్టు.

నేను బి.ఏ. (ఆనర్సు).

నా భాగం రు.25 లక్షలు పైబడి- 40 శాతం షేరు వుండింది. నేటి లెఖ్ఖల్లోనైతే రు. 20 కోట్లు పైమాటే...

వ్యాపారం సుఖంగా సాగినంతకాలంగా చాలా హుషారుగా, జల్సాగా బిజిబిజీగా మా టైం క్షణమొక యుగంలా గడిచిపోయింది.

కాలం - విధి వక్రించాయి.

198లో నా పార్టనర్ నన్ను అనుమానించాడు.

నాపై నిందారోపణలు చేశాడు.

నేనొక మోసకారినన్నాడు. దాంతో నా సమస్యలు మొదలయ్యాయి. నా భాగస్వామి నేను నిధులు దుర్వినియోగం చేశాననీ ఆరోపించాడు.

క్రమేణా-2000 సంవత్సరం నాటికి ఈ ఆరోపణల పర్వం తీవ్రస్థాయికి అందుకుని నాపై దుర్భాషలు బహిరంగంగానే చేయడం ప్రారంభించాడు.

నేను చేసిన నిధుల దుర్వినియోగానికి ప్రాయిశ్చిత్తంగా వ్యాపారం నుండి వైతొలగి పొమ్మనమని నన్ను ఆదేశించాడు. వ్యాపారంలో చిల్లిగవ్వ రాదని నిక్కచ్చిగా చెప్పాడు.

తదనంతరం ఆతనిపై తిరిగి ఎవరూ కోర్టులో కేసు వేయని రీతిలో – ఎవరూ ఈ బిజినెస్ ద్వారా ఏమీ ఆశించకుండా ఉండేలా **ఒక అగ్రిమెంటు రాసి** ఇమ్మనమని ఒత్తిడి తెచ్చాడు.

ఎటూపాలుపోని పరిస్థితులవి.

నా బిజినెస్ పార్టనర్ ఎవరోకాదు. స్వయానా మా అక్కగారి భర్త మా భావగారు. ఐనా కూడా, వ్యాపారంలో డబ్బు దగ్గర బంధుత్వం, ప్రేమలు కరవయ్యాయి.

మా కుటుంబానికి బాగా ఆప్తులు, బాబా ప్రేమికులు డా॥ జియస్‌యన్‌మూర్తిగారు. ఆయనొకసారి మా యింటికి వస్తే శ్రీ మూర్తిగారిని సలహా అడిగాను.

నీ మనస్సునే ప్రధానంగా ఒక నిర్ణయం తీసుకొనమని ఆయన సలహాయిచ్చారు. వ్యాపారం నుండి నిష్క్రమిస్తూ అగ్రిమెంటు రాసివ్వడంపై ఆయనకూడా ఒక ఆలోచన చేయమన్నారు.

ఈ విషయాలన్నింటినీ మరచిపోయి మీ బావగార్ని క్షమించి వదిలేయగలవా? అని నా వ్యాపార భాగస్వామిని ఉద్దేశించి డా॥ జి.ఎస్.ఎన్. తిరిగి అడిగారు.

మెహెర్‌బాబాకు అంతా తెలుసు . అంతామరచి పోగలను. క్షమించగలనని గట్టిగానే చెప్పాను. అయితే, అగ్రిమెంటు రాసి ఇచ్చేయమని ఆయన సలహా ఇచ్చారు.

అనంతరం వ్యాపారలావాదేవీలు అన్నీ ముగిసాయి.

ఆ శకం, ఆ ప్రస్థానం అంతటితో ముగిసింది.

చేతిలో రూపాయి లేని పకీరునయ్యాను.

పెద్దలు ఇచ్చిన ఆస్థిగా లక్నోలో ఒక పెద్ద మండువా ఇల్లువుంది.

2002లో వ్యాపార సంబంధాలు తెగిపోయాక, ఒట్టి చెతుల్తో – కట్టుబట్టల్తో అన్నట్లు మిగిలాను. ఉన్నటువంటి యావదాస్తి వ్యాపారంలోపెట్టాను.

**"కరిమింగిన వెలగపండు"** చందాన– నా వ్యాపారం ముగిసింది.

ఆ దరిమలా 2002 జనవరి 30,31 తేదీలలో తొలిసారిగా అవతారుని అమరతిథికి





హాజరయ్యాను. అవతారుని దర్శనం చేసుకుని తిరిగి ఇంటికెళ్ళాను. ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి సమయాన కుడి పార్శ్వంలో Paralysis – పక్షవాతం అటాక్ చాలా తీవ్ర స్థాయిలో వచ్చింది.

బాబా నా కదలికలపై 'చెక్' పెట్టాడు.

సాధారణంగా డాక్టర్లు ఏమని చెప్తారంటే– కుడి భాగాన పక్షవాతం వస్తే **'నాలుక'** మడతపడి మొద్దుబారి ముందుగా నోట మాట పోతుంది.

కానీ నా విషయంలో బాబా దయచూపారు.

నామాట స్పష్టంగానే వుంది. ప్రస్తుతం నడుచుకుంటూనో లేదా ఆటోలోనే సుఖంగా ఎగువ మెహెరాబాద్ దాకా వెళ్ళి రాగల్గుతున్నాను.

ప్రస్తుతం ఏడాదిలో మూడు నాల్గుసార్లు మెహెర్‌బాద్‌కు వస్తున్నాను. మౌనదినం రోజున తప్పక హాజరవుతున్నాను. ఒకసారి వస్తే అప్పటిలా పదినిముషాలుండటం కాదు. పది పదిహేను రోజులుండిపోతున్నాను.

లక్నోలో బాబా ప్రేమికులు కొందరు నన్ను చూసి భయపడ్డారు.

బాబా దగ్గరకెళ్ళాక నాకు సమస్యలు అధికమయ్యాయని అంటానని వారనుకొన్నారు.

అయితే నేనలా అనుకోలేదు. నా గత జన్మ సంస్కారాలు, అవతారుని సమక్షంలో శుద్ధిజరుగుతోందని నేను భావిస్తున్నాను.

త్వరగా నా జీవిత చక్రాన్ని తిప్పుతున్నాడని భావిస్తున్నాను.

వ్యాపారంలో చేరకముందు Indian Navy లో (1968-70) 102/103, General Duty Paralence Trainee Pilotగా చేరాను. కానీ శిక్షణా కాలంలోనే ఆ సముద్ర జలాలు పడకపోవడంతో ఆ సర్వీసు నుంచి డిశ్చార్జ్ చేశారు.

అనంతరం, లక్నోలో బి.ఏ. ఆనర్సు పూర్తి చేసి వ్యాపారంలో ప్రవేశించాను.

పుట్టకతోనే ధనవంతునిగా తల్లితండ్రుల సమక్షంలో ఐశ్వర్యం అనుభవించాను. ప్రస్తుతం లక్నో నుంచి ఢిల్లీ చేరాను. నా వ్యాపారలావాదేవీలు ముగిసిన సందర్భంలోనే నా కొడుకు (22) చిన్న వయస్సులోనే ఢిల్లీలో ఉద్యోగం సంపాదించాడు. నా కొడుకు బి.ఇ. ఎమ్.బి.ఏ చేశాడు. నన్ను – నా భార్యని ఢిల్లీకి పిలిపించుకున్నాడు. ప్రస్తుతం మా కిష్టమయినప్పుడల్లా మెహెరాబాద్‌కు వచ్చీ వెళ్తున్నాను. అవతారుని పుస్తకాలు ఇంగ్లీషు

నుండి హిందీలోకి అనువదించి- ప్రచురించే బాధ్యత చేపట్టాను. ఆ పనిలో ప్రస్తుతం బిజీ బిజీగా వున్నాను.

ఆనాడు అవతారుడు పంపిన లేఖలో సూచించినట్లు, ఈ పనిని ఆయనగారు అప్పగించిన బాధ్యతగా భావిస్తున్నాను. హిందీ పాఠకులకు బాబా సాహిత్యాన్ని అందజేసే ప్రయత్నం చేస్తున్నాను. నా శేషజీవితం ఇలా ఉందని శ్రీసమీర్ తన స్వగతం ముగించారు.

తెలుగు పాఠకుల పక్షాన వారికి జైబాబా చెప్పి సెలవ్ తీసుకున్నాను.

ఈ దఫా మీరు మెహెరాబాద్ వెళ్ళినప్పుడు బుర్రమీసాల సమీర్‌జీని సంప్రదించే ప్రయత్నం చేయండి. మరిన్ని విషయాలు అడిగి తెలుసుకోండి.

ఆయన ఫోన్ 011-460 75921, 09871-608615,

email : ambcosmicfoundation @gmail.com.

## టెక్కలి

శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో 29.03.2009నాడు ఉదయం 9.30 నుండి 1.30 వరకు ప్రత్యేక మెహెర్‌బాబా సహవాస్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత శ్రీ రంగప్రసాద్ , శ్రీకాకుళం సెంటర్ అవతారుని సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ చాగంటి అఘోరపతి, శ్రీ డి. శ్రీనివాసరావు, శ్రీ సన్యాసిరాజు తదితరులు ప్రసంగించారు. శ్రీ చాగంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## విశాఖపట్నంలో

శ్రీ డి.మెహెర్‌బాబా వారి తండ్రి స్మృత్యర్థం విశాఖలో ఏప్రిల్ 3న అవతారుని విశేష సత్సంగ్ కార్యక్రమం నిర్వహించడమైంది. శ్రీ ఎల్.వి.ఆర్ మూర్తి అవతారుని సందేశాలపై ప్రసంగించారు. శ్రీ మల్లిక్ & పార్టీ బాబావారి సంకీర్తనలను ఆలాపించారు.

**– సన్యాసి రాజు, విశాఖపట్నం**

***మీరిచ్చే అడ్రస్సుల్లో మీ పోస్టలు అడ్రస్సు - పిన్‌కోడ్ సక్రమంగా రాయండి. సకాలంలో మెహెర్‌బాబాను మీ ఇండ్లకు ఆహ్వానించండి –ఎడిటర్.***





# శ్యామ్ కేరేవాలా

అవతార్ మెహెర్‌బాబాతో అత్యంత సన్నిహితంగా మెలిగిన కుటుంబీకులలో శ్యామ్ కేరేవాలా ఒకరు. ప్రస్తుతం దిగువ మెహెరాబాద్‌లో స్థిరపడ్డ శ్యామ్‌జీ, ఇటీవల కొవ్వూరు-మెహెరస్థాన్ వార్షికోత్సవంలో పాల్గొని, మెహెరాబాద్‌కు తిరిగి వెళ్తూ, హైదరాబాద్‌లోని కోఠి సెంటర్ సందర్శించారు. స్థానిక బాబా ప్రేమికులను ఉద్దేశించి సుమారు 60 నిముషాలు పైగా ప్రసంగించారు. అవతారుని సమక్షంలో తమ జ్ఞాపకాలు కొన్నింటిని సవివరంగా వివరించారు.

**మా ప్రతినిధి - శ్రీ పి.ఎస్.కె.శర్మ, హైదరాబాద్ అందిస్తున్న ఆ వివరాలు ఒకసారి పరిశీలించండి.**

ఒక సందర్భంలో బాబా పూనే గురుప్రసాద్‌లో వుంటుండగా కొందరు క్రైస్తవ సోదరులు బాబా దర్శనార్థం వచ్చారు. వారిని ఉద్దేశించి బాబా, మీరేమైనా ప్రశ్నలు అడగదల్చుకున్నారా? అని అడిగారు. Infinite **'అనంతం'** అంటే ఏమిటి? అని బాబాని అడిగారు.

పరిమితమైన మనసుతో అపరిమితమగు భగవంతుడిని తెలుసుకోవడం చాలా కష్టం అని బాబా అన్నారు. చీమ చైతన్యానికి మనిషి చైతన్యానికి ఉన్నంత తేడా, మనిషికి-దేముడికి వుంది. అందువల్ల నేను చెప్పినా మీకు అర్థంకాదన్నారని కేరేవాలా తెలిపారు. అలాగే బాబాని దర్శించుకున్నవాళ్ళు, ఆయన్ని ఎంతోకాలంగా పరిచయమున్న వ్యక్తిని చూశినట్లుందన్నారు. బాబాని తొలిసారిగా చూసినవారందరికీ ఇదే అనుభూతి కల్గడం సహజం అని శ్యామ్ కేరేవాలా వివరించారు.

మరో సందర్భం గురించి శ్యామ్‌కేరేవాలా ప్రస్తావిస్తూ, మెహెరాబాద్ మండలిహాలులో వున్న బాబా ఒకరోజున హఠాత్తుగా ఒక ప్రేమికునితో Take down what I say అన్నారు.

Real Existance is God.

Non Existance is God.

If something is leftover, that is also God.

ఆదిమధ్యాంతరహితుడు భగవంతుడు అని, భగవంతుని గురించి బాబా నిర్వచించారు. ❖❖❖

బాబా దర్శనార్థం ఒక రోజున రామచంద్ర గాడేకర్ బాబా సమక్షానికి తన భార్యతో కల్సి వచ్చారు. శ్రీ గాడేకర్‌కి భక్తశిరోమణి అనే బిరుదు బాబా ఇచ్చారు. వారికి బాబా ఆలింగనం ఇచ్చి, ఆ తర్వాత యోగక్షేమాలు అడుగుతూ, ఏమిటి? ఆకస్మికంగా ఇలా వచ్చారని ప్రశ్నించారు. శ్రీ గాడేకర్ తదేకంగా బాబాను చూస్తూ కళ్ళనీళ్ళ పర్యంతమవుతున్నారు. ఆయన బాబాని ఎప్పుడు కలిసినా అలా ఆర్ద్రతతో కళ్ళంబడి నీటి ధారలు చెంపలపైనుండి జాలువారుతూ మాకు కన్పించేవారు.

వివేకనందుడు ఏమన్నారంటే Just like bath to the body, Tears are bath to the internal body అన్నారు. ఈ దేహానికి స్నానం ఎలాంటిదో, అంతః శరీర పరిశుభ్రతకు కన్నీరు అలాంటిదన్నారు.

ఇది ఇలావుంటే రామచంద్ర గాడేకర్‌గారి భార్య బాబాతో కేవలం మీ దర్శనంకోసం వచ్చాం బాబా అని అన్నారు.

బాబా చిరునవ్వునవ్వారు. కొంతసేపయ్యాక బాబాతో ఆమె నా కుమారునికి అమెరికాలో సీటు వచ్చింది. నీ పర్మిషన్ కావాలి బాబా. ఆతడిని అమెరికాకు పంపమంటావా? బాబా అని అడిగారు.



Oh! you came for My darshan ? ఓ! నీవు నా దర్శనం కోసమే వచ్చారా? అని నవ్వుతూ తమ కుమారుడిని నిక్షేపంగా పంపమని, తాను అనుమతిస్తున్నట్లు బాబా ప్రకటించారు.

ఆతనే శ్రీ దిగంబర్ గాడేకర్.

ఇంకా- ఆ తర్వాత ఆమె- మా అమ్మాయికి మంచి సంబంధం వచ్చింది. నీ అనుమతి కావాలి బాబా అని అన్నారు.

Oh - you came for My darshan? Go ahead. Permitted అన్నారు.

ఆమె ఇంకా ఇలా తన చిట్టా





కొనసాగిస్తూ- బాబా-పూనేలో జరిగే ఎన్నికల్లో పోటీచేయాలని వుంది. నీ పర్మిషన్ కావాలి అన్నారు.

బాబా వెంటనే ‘No’- వద్దు. నా ప్రేమికులకు రాజకీయాలు నిషిద్ధం. నన్ను కాదని వెడితే I will reverse the key అన్నారు.

ఆ తర్వాత ఆమె పోటీచేసింది. ధరావత్తుకూడా కోల్పోయింది అని శ్యాం కేరేవాలా వివరించారు.

ఆ సమయంలో శ్రీ రాంచందర్ గాడేకర్ మౌనంలో వున్నారు.

బాబా రాంచందర్ గాడేకర్‌తో నీ కొడుకు అమెరికాలో వుంటాడు. నీ భార్య రాజకీయాలు అంటోంది. నీవు ఒంటరిగా ఏం చేస్తావ్? నా దగ్గరకి వచ్చేయి. వస్తావా? అని అడిగారు.

గాడేకర్ తప్పకుండా బాబా అన్నారు.

బాబా Okay come to me అన్నారు.

ఇది జరిగిన కొన్ని రోజులకే శ్రీ గాడేకర్ అవతారునిలో ఐక్యమయ్యారు.

❖❖❖

సదాశివపటేల్ బాబాకి చిన్ననాటి స్నేహితుడు. ఒకసారి ఒక సమావేశం ముగిశాక బాబా, నాకు విశ్రాంతి కావాలి. మీరందరూ వెళ్ళి భోజనం చేసిరండన్నారు. మ॥ 2.30కి తిరిగి కలుద్దాం అన్నారు.

సోరబ్‌జీ అందరికీ వెజిటేరియన్- నాన్‌వెజిటేరియన్ వంటకాలు పంపారు. మండలిసభ్యులు కొందరు సదాశిరపటేల్‌తో రోజూ వెజిటేరియన్ ఫుడ్ తీసుకుంటున్నావు కదా, ఈ రోజు నాన్-విజిటేరియన్ తీసుకోవల్సిందని ఒత్తిడి చేశారు.

సదాశివపటేల్ తనకు ఏదైనా ఫరవాలేదంటూ తన అంగీకారం తెలిపారు.

బాబాకి ఏరుచ్ ద్వారా ఈ విషయం తెలిసింది.

భగవంతునిపై ప్రేమ ముఖ్యం. మీరు తినే ఆహారం ప్రధానం కాదు.

No pride to vegetarian- No Shame to Non- Vegetarian అని బాబా అన్నారు.

ఒకసారి ఒకరు బాబాను మీరు మనుష్యులకు ఏ రకం ఆహారం ఇస్తారన్నాడు.

బాబా Inner food is not important. outer talk is important. Please note that Baba is keeping watch on you అన్నారు.

❖❖❖

మా తల్లిగారి కుటుంబం అంతా మెహెర్‌బాబాని అవతారునిగా, భగవంతునిగా ఆరాధిస్తారు అని శ్యాం కేరేవాలా చెబుతూ,

నాకు మా తల్లిద్వారా బాబా గురించి కొద్దిమాత్రంగా తెలుసుకోగల్గాను.

వాణిజ్య ఓడలో చాలాకాలం పన్జేసిన నేను చైనా మినహా అన్ని దేశాలు చూశాను. కెనడాలోకి లాంకోబర్ ప్రాంతానికి వెళ్ళాను. అది అత్యంత సుందర ప్రదేశం. ఆ ప్రదేశం నాకెంతో నచ్చింది. అక్కడ స్థిరపడాలన్నది నా కోరిక. ఈ విషయాన్నే మా అన్నగారితో ఒక రోజున అన్నాను. ఆయన కాస్తా ఈ మాటని బాబా చెవిన వేశారు.

దాంతో బాబా దర్బారులో ఆయన ఎదుట ఉన్నప్పుడు నన్ను భోజనం చేసి రమ్మన్నారు. మధ్యాహ్నం అంతా బాబా ఎందుకో ఆనాడు సంతోషంగా లేరు.

మా అన్నయ్య బాబాని, ఈ విషయమే కారణం ఏమిటని అడిగారు.

అందుకు బాబా నీ తమ్ముడే అన్నారు.

వాడో మూర్ఖుడు.

కెనడాలో చలిఎక్కువగా ఉంటుంది. భార్యా, ఇద్దరు పిల్లలుతో ఆ చలిని ఎలా తట్టుకుని ఉండగల్గుతారు? ప్రపంచంలో అందరూ నా కాళ్ళదగ్గర ఉండాలని అనుమతి అడుగుతారు. నీ తమ్ముడు యిక్కడ్నుంచి కెనడాకి పోతానంటున్నాడు. ఒట్టి చవటాయి- అన్నారు.

నాలాంటి వారు కెనడాలో వుండలేరు అని తెల్సుకుని, ఆ దరిమలా నా ఆలోచనలని విరమించుకున్నాను.

India is my place . I pray Baba to grant me future birth also in India only అని అన్నారు.

❖❖❖

ఒకసారి బాబా దగ్గర 25-30 మంది వున్నారు. నాకేసి చూపించి వీడు షిప్‌లో పన్జేస్తున్నాడు. బాగా డబ్బు సంపాదిస్తున్నాడు. జేబులో చేయ్యి పెట్టడు. పిసినారి. కనుక మనందర్నీ ఈ రోజు లారెన్సు & హార్డీ సినిమాకి తీసుకెళ్ళాలి అన్నారు.

లారెన్స్& హార్డీ, చార్లీచాప్లిన్ సినిమాలంటే బాబాకి యిష్టం.

నేను సినిమాకి తీసుకెళ్ళాను. అందరూ ఆనందగా చూస్తున్నారు.

హఠాత్తుగా బాబా Let us go అన్నారు.

బాబా సినిమాలకి తన ఆంతరంగిక కార్యక్రమాల్లో భాగంగా వెళ్ళేవారు. సరదాకోసం కాదని మండలి సభ్యుడు ఏరుచ్ వివరిస్తూ- బాబా మరో 5 నిమిషాల్లో సినిమా





అయిపోతుంది. కొద్దిసేపు ఉందామని తమ వారందరి తరఫునన్నట్లు అభ్యర్థించాడు. బాబా కూడా సరేనన్నారు. అయితే ఇంతలో సినిమాహాల్లో కరెంటు పోయింది. అది ఎంతసేపటికి రాకపోయేసరికి, 5 నిముషాలు గడవగానే - ఐదు నిముషాలు అయిపోయింది. పదండి పోదామని బాబా అన్నారు. అలా మా సినిమా కార్యక్రమం ముగిసినది.

ఇలా బాబా సమక్షంలో గడిపిన శ్యాం కేరేవాలా అవతారుని సందేశాలపై అనేక విషయాలు చెప్పారు.

●

# శ్రీ మాధవపెద్ది



శ్రీ మాధవపెద్ది మృత్యుంజయరావు (64) ఏప్రిల్ 4వ తేదీన గుంటూరులో స్థానిక ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బాబాలో లీనమయ్యారు.

శ్రీ మాధవపెద్ది తన జీవితం కడదాకా నిరాడంబరంగా నిజాయితీతో తన మిత్రులందరితో ఎంతో స్నేహపూర్వకంగా గడిపారు. **మా జయరావు** - మంచి స్నేహానికి మారుపేరని ఆయన మిత్రులు కొనియాడతారు. గొప్ప సంస్కారవంతుడని, పరుషంగా మాట్లాడవలసిన సందర్భంలో కూడా ఎదుటివారిని నొప్పించని రీతిలో ఆయన ఉండేవారని, ఆయనది ఒక అరుదైన విలక్షణమైన వ్యక్తిత్వమని ఆయన మిత్రులు, బంధువులు పలువురు తమ సంతాపం తెలియజేసారు. ఈయనకు భార్య - శ్రీమతి మల్లాది పద్మజ, ఇద్దరు కుమారులు- మెహెర్ కృష్ణ కిషోర్, మెహెర్ సుశీల్ ఉన్నారు. మల్లాది గోపాలకృష్ణమూర్తి, సుశీలాకృష్ణల పెద్ద కుమార్తెయిన శ్రీమతి పద్మజ అవతారుని నామస్మరణలో, ఆయన సేవకు అంకితమైన ధన్యురాలు.

శ్రీ జయరావుగారి అంత్యక్రియలకు ముందుగా స్థానిక గుంటూరు సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ కనకయ్య , శ్రీ సుబ్బారావు, శ్రీ బి.డి.నర్సింహారావు తదితరులు బాబావారి ప్రార్థనలు, ఆరతి, బిగ్గరగా ఆలాపించారు.



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చురీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

ఇంతకి శివ ఏమన్నాడంటే, బాబా స్నానం చేసిన పవిత్రగంగ ఈ నీళ్ళు. వీటిలో తల ముంచి, నా పాపాల్ని కడుగుకొంటున్నాను అని చెప్పాడు. ఈ మాటలు విన్న బాబా, శివని తన ప్రక్కనే కూర్చోమన్నారు. తనపై నీళ్ళు పోయగానే అవి నీపైన కూడా పడతాయన్నారు. చిన్నారి శివ మనస్సు ఆనందంతో గెంతులు వేసింది. శివ స్కూల్లో చేరి మూడురోజులయింది అప్పటికి. మెహెరాశ్రమం పిల్లల్లో చిన్నవాడు ఆ రాత్రి బాబా వారి దగ్గరే పడుకొంటానని మారాం చేశాడు. బాబా వారు సరేనన్నారు. తన దగ్గర వో గంట పడుకొన్నాక గదిలో చెప్పులు విడిచిన చోటకి వెళ్ళి నిద్రపొమ్మన్నారు. చెప్పిన ప్రకారం చేశాడు. తెల్లవారాక బాబా శివని ముద్దాడి, కొద్ది రోజులపాటు మౌనం పాటించమన్నారు. 'అలాగే బాబా' అని తల ఆడించాడు శివ.

మండలివారికి బాబా ఎన్నో నియమాలుపెట్టారు. ఎవరి కప్పులో వారే టీ త్రాగాలి. ఎవరిప్లేట్లో వాళ్ళే భోజనం చేయాలి. ఇంకొకళ్ళ కప్పు, ప్లేటు పొరపాటున కూడా వాడకూడదు. నియమ భంగం ఎవరు చేసినా, వెంటనే బాబాకి ఫిర్యాదు వెళ్ళి పోతుంది.

ఒక రోజున ఏమయిందీ, బాపూ బ్రాహ్మణ్, పెండు కప్పు తీసుకువెళ్ళి టీ ఇమ్మన్నాడు. నీ కప్పు ఏది అంటే, స్కూలుకి పిల్లల్ని తీసుకువెళ్ళటంలో ఆలస్యమౌతుంది. ఈవేళ్టికి సర్దుకుపోనీ అన్నాడు. టీ సెక్షన్ ఇన్‌చార్జి అర్దషేర్ అలాకుదరదన్నాడు. బాపూచేతిలో కప్పు తీసుకుని ఇది పెండుది అంటూ ప్రక్కనపెట్టాడు. బాపూ అగ్గిగుగ్గిలమయ్యాడు. పెండుకి ఫిర్యాదు చేశాడు. పెండూ అర్దషేర్ దగ్గరకి వెళ్ళారు. ఏమయిందని అడిగాడు. బాపూకి టీ ఇస్తే ఏమయిందిట అన్నాడు. సరే, బాబా వారి నియమం ప్రకారం తన కప్పు తెచ్చుకోలేదు బాపూ. అలా అని అతగాడిచ్చిన నాకప్పుని దాచి పెట్టావెందుకని నిలదీశాడు.

అర్ధషేర్ తొణక లేదు. బెణక లేదు. బాబావారి నియమం నియమమే. అందరికీ వర్తిస్తుంది. అందరూ ఎప్పుడూ పాటించి తీరాల్సిందే. ఇహనీ కప్పు అంటావా, దాన్ని తిరిగివ్వను అంతే, అన్నాడు.





ఈ మాటలు పెండుకి చిరాకు తెప్పించాయి. రుసరుసలాడుతుంటే, బువాసాహెబ్ వచ్చారు. జరిగింది తెలుసుకొని, అర్థషేర్‌ని సమర్థించారు. మాటా మాటా పెరిగింది. వాగ్యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. ఒక్కసారి నిరాశ నిస్పృహ ఆవిరించాయి. పెండూని గట్టిగా అరిచేసేడు. ఈ ఇరానీలు ఇంతే. వీళ్ళు అడవి మనుషులు అన్నాడు. బువాసాహెబ్ ఖంగుతిన్నాడు. నా దగ్గర అసిస్టెంట్‌గావున్న వ్యక్తి నన్నే ఇంతమాట అంటాడా అనుకొన్నాడు. వెంటనే బాబాకి చెప్పేడు. పెండూ వున్నంతవరకు నేను మేనేజరుగా వుండనని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పేడు. 'పెండూ, అర్దషేర్‌లని పిలవండి', అన్నారు బాబా. వాళ్ళిద్దరు పరుగునవచ్చారు. ఇంతకీ ఏమయింది, అని బాబా పెండూని అడిగారు. వొకరి కప్పులు, ప్లేట్లు మరొకరు వాడకోవటం మాములే మాకు. ఇవాళేకాదు, రోజూను. ఇంతరాద్ధాంతం ఈ వేళ ఎందుకు చేస్తున్నట్లు? నాకు అంతుపట్టటం లేదన్నాడు.

ఏం? పెండూ చేస్తున్నది నిజమేనా? అని బాబా అర్ధషేర్‌ని నిలదీశారు. "అబ్బే! లేదు బాబా. నేనెప్పుడూ ఇంకొకళ్ళ కప్పులు ప్లేట్లు వాడలేదు", అన్నాడు. అరిచినంత పనిచేశాడు పెండూ. ఇది పచ్చి అబద్ధం బాబా అన్నాడు. కోపంతో వూగిపోయాడు. ప్రక్కనే పెద్ద గరిటె కనిపించింది. దాన్ని తీసుకొన్ని అర్ధషేర్‌పైకి లంఘించాడు. బాబా తమ్ముడు బెహ్రం కలగచేసుకొని, గరిటను లాక్కున్నాడు. పెండూ ధోరణి బాబాని కలత పెట్టింది. చివాట్లు పెట్టారు. పెండూ నోరు విప్పితే వొట్టు. బుద్ధిమంతుడైన బాలుడిలా తలదించుకొని నిలబడ్డాడు. కాసేపు వాతావరణం గంభీరంగా మారింది. కాలం స్థంభించినట్లని పించింది. బాబా సంగతి మీకు తెలుసుకదా! ఆయనకి కోపంరాదు. కోపం వచ్చినట్లు కనపడ్డా అది కేవలం కొన్ని సెకండ్లు మాత్రమే. ఈ వేళా ఇంతే అయింది.

బాబా పెండూని పిలిచి వోహిత వాక్యం చెప్పారు. కోపం మంచిది కాదన్నారు. కోపాన్ని నిగ్రహించుకోలేని వ్యక్తి దుర్బలుడి క్రింద లెక్క అన్నారు. కోపాన్ని జయించమన్నారు. ఇదేమీ ఆషామాషీ పనికాదు అని హెచ్చరిస్తూ, కోపాన్ని జయించాలాంటే, మనోస్థైర్యం అవసరమన్నారు. దేశాన్ని పరిపాలించగల సేనాధిపతికి తన కోపాన్ని

అదుపుచేసుకోవాలి. లేకపోతే కష్టమేకదా అని పేర్కొన్నారు.

బాబా వారు ఏమనుకొన్నరో ఏమో, పెండూని రుస్తుమ్‌కి అసిస్టెంటుగా నియమించారు. దిగువ మెహెరాబాద్‌లో మండలిమానేజరుగా రస్తుం పనిచేస్తున్నాడు కాబట్టి, పెండూ కొండదిగినట్లే. ఎందుకంటే బువాసాహెబ్ కార్యభూమి ఎగువ మెహెరాబాద్ కావటంవల్ల, ఇంతవరకూ పెండూ కొండపైనే పనిచేస్తున్నాడు. రుస్తుందగ్గరకి మారినా పెండూ రోజూ కొండపైకి పోకతప్పదు, ఎందుకని అంటారా? ఎందుకంటే అతనేకదా బాబాకి స్నానం చేయించేది.

నవంబరు 10వ తేదీన బాబా మళ్ళీ ఉపవాస దీక్ష పట్టారు. కేవలం పాలు, కాఫీ తప్ప మరేమీ తీసుకోనన్నారు. ఐదున్నర నెలలపాటు సాగిందీ ఉపవాసం. నవంబరు 10వ తేదీ ధుని వార్షికోత్సవాన్ని బాగా వేడుకగా జరిపారు. సాయంత్రం, చీకటిపడుతూనే అందరూ ధుని చుట్టూ చేరారు. ధుని వెలిగించారు. భక్తిగీతాలు పాడారు. ధునికార్యక్రమం పూర్తయ్యేసరికి వర్షం మొదలయింది. మూడురోజులు కురిసిందా వాన.

నవంబరు 12వ తేదీన, స్కూలు పిల్లల్ని బాబా దగ్గరికి తీసుకువెళ్ళారు. అందర్ని వొక్కసారే కాదు ఇద్దరేసి, ముగ్గురేసి చొప్పున బాబా దర్శనం చేయించారు. మరి బాబా వారు ఏంచేసారు? తన సమక్షానికి వచ్చిన పిల్లల పాదాలు కడిగి, తువ్వాలుతో తుడిచారు. శీతాకాలం కదా, చన్నీళ్ళతో పాదాలు కడగటంవల్ల జలుబుచేయకుండా, తలకో మందు బిళ్ళ ఇచ్చారు.

కె.జె.దస్తూర్‌కీ మిగతాటీచర్లకీ పడుతున్నట్లు లేదు. నేను క్లాసులో పాఠం చెప్తుంటే, వాళ్ళు నా ఏకాగ్రతని చెడగొడ్తున్నారు. క్లాసుప్రక్కనే కూర్చొని గొడవ గొడవ చేస్తున్నారని బాబాకి ఫిర్యాదు చేశాడు. ఓహో! అలాగా! అయితే వాళ్ళకి దురంగా పాఠం చెప్పమన్నారు. ఆవేళ్టి నుంచీ దస్తూర్ క్లాసు మిగతా క్లాసులకి దూరంగా ఏర్పాటైంది.

నవంబరు 14వ తేదీన మెహెర్జీ కర్కారియా వచ్చాడు. అతన్ని ఇంగ్లీషు పాఠాలు చెప్పమన్నారు. సరేనన్నాడు. మెహెర్జీని టీచరుగా నియమించాలన్న ఆలోచన ఇప్పటిదా? గతంలో అతను బాబా దర్శనార్థం వచ్చినప్పుడు బాబా చెప్పారు, ఇక్కడ మెహెరాబాద్‌లో వుండి, పాఠాలు చెప్పమని. అతను ఎందుకనో సుముఖత చూపలేదు. ఇంజనీరింగ్ పరీక్షలు రాస్తున్నాను. తప్పితే ఇక్కడికి వస్తాను అన్నాడు. తప్పక పాసవుతానన్న ధీమాతో అన్నాడు అప్పుడు. దురదృష్టంకొద్దీ పరీక్ష తప్పాడు. వెంటనే మెహెరాబాద్ ప్రయాణం కట్టాడు.

నవంబరు 14వ తేదీ నుంచి బాబా పరిష్యన్ పాఠాలు చెప్పసాగారు. అప్పటివరకూ పాద్రీ పరిష్యన్ బోధించాడు. మౌనమూర్తి పిల్లలకి పాఠాలు ఎలా చెప్పగలడన్న





ధర్మసందేహాన్ని బాబావారే తీర్చారు. అక్షరఫలకంపై బాబా వేలు కదులుతుంటే రావ్ సాహెబ్ ఆ పాఠాన్ని పైకి చదివినిపించేవారు. పిల్లలని శ్రద్ధగా వినేవారు. ఏడాది పట్టే పాఠాలని నెలరోజుల్లోనే వొంట బట్టించుకొన్నారు.

బాబా ఏమిటి, పిల్లలకి పాఠం చెప్పడం ఏమిటి అనుకొంటున్నారా. బాబావారి ప్రతిపనిలోనూ వోప్రత్యేక ఆశయం వుంటుంది. అది మనవాళ్ళకు కనబడకపోవచ్చు. అదివేరే విషయమనుకోండి. ఇప్పుడు ఈ పిల్లల సంగతే తీసుకోండి. వాళ్ళ పరిష్యన్ పాఠం నేర్చుకొంటున్నారనేకంటే, బాబావారి ప్రేమామృతపానం చేస్తున్నారంటే బాగుంటుంది. బాబా కనుసన్నల్లో కూర్చొంటున్నా పిల్లల్లో భగవంతుని గురించి తెలుసుకోవాలన్న తృష్ణ ఏర్పడింది.

ఉపవాసదీక్ష వల్ల బాబా నీరసపడుతున్నాడు. ఐనాసరే పిల్లలకి చదువు చెప్పటం, వాళ్ళతో ఆటలు ఆడటం మానలేదు. స్కూల్లో జరుగుతున్న ప్రతిచిన్న విషయాన్నీ పట్టించుకొంటున్నారు.

మెహెరాశ్రమంతోపాటు సాధకుల ఆశ్రమాన్ని పెడితే బాగుంటుందన్నారు బాబా. బాబా ఇచ్చ మా ఇచ్చ అన్నారు మండలివారు. వెంటనే కొత్త ఆశ్రమ నిర్మాణం పనులు మొదలయ్యాయి. ఇంతకీ సాధకుల ఆశ్రమం ఎక్కడ కడుతున్నారని కదూ మీ ప్రశ్న పాఠకమహాశయ! అయితే వినండి. మెహెరాబాద్ కొండపై ఇప్పటి సమాధి ప్రక్కనే సాధకుల ఆశ్రం వెలిసింది. అప్పట్లో సమాధి అందరిదృష్టిలో వో గొయ్యిగది.

పరిష్యానుంచి 14 మంది పిల్లలు జూలైలో వచ్చిన సంగతి పాఠకులకు గుర్తింది కదా. వాళ్ళలో వో కుర్రాడి పేరు ఆలీ అక్బరు. భగవత్ చింతన ఎక్కువ వాడికి. బాబాని ఎంతో ప్రేమగా సేవించేవాడు. ప్రేమమూర్తి ఈ ప్రేమార్తునికి పెట్టినముద్దు పేరు–మజ్ను. వీళ్ళు వచ్చిన కొద్దిరోజులకి బొంబాయి నుంచి ముస్లిమ్‌ల పిల్లలు చాలా మందివచ్చి మెహెరాశ్రమంలో చేరారు. ఇప్పుడు మనకు 'అలోబా'గా చిరపరిచితమైన ఆలీ అక్బర్ షాపుర్‌జమాన్ వాళ్ళలో ఒకడు. అతని వయస్సప్పుడు 11 ఏళ్ళు.

నవంబరు 21న మరో కుర్రాడు చేరాడు. అతని పేరు సయ్యద్ ఆలీ హాజీ మహమ్మద్. తండ్రితో వచ్చాడు. అయితే బాబా అతడ్ని చేర్చుకోనన్నారు. తండ్రి పదేపదే వేడుకొన్నాడు. మా అబ్బాయిని, మీ దగ్గర వుంచుకోండి బాబా అని ప్రాధేయపడ్డాడు. బాబా చివరకి 'సరేలే, ఇక్కడ వుండనీ, అన్నాడు. ఈ కుర్రాడిని అందరూ ఆఘా ఆలీ అని పిలిచేవారు ఆలీని చేర్చుకోవటం తమకి ఎందుకు ఇష్టం లేదో బాబా చెప్పలేదు. బాబా అయిష్టతకి కారణాలు నెమ్మదిగా తెలిసివచ్చాయి. ఆవేళ అంటే నవంబరు 21న తేది మధ్యాహ్నం బి.ఎఫ్.భరూచా అన్న పెద్ద మనిషి బాబా దర్శనం కోసం వచ్చారు. మెహెర్‌బాబా పేరువిన్నాడట. ఈ గొప్ప గురువు ఎవర్లో కలుద్దాం అనుకొన్నాడు. బాబాతో అతని

సంభాషణ ఆసక్తికరంగా వుంది. అతను చాలా సూటి ప్రశ్నలు వేశాడు. బాబావారు సూటి జవాబులే ఇచ్చారు.

ప్రశ్న– అతిత్వరలో గొప్పయుద్ధం వస్తుందంటారా?

జవాబు– ఆ! తప్పకుండా, పెద్ద యుద్ధమే వస్తోంది. మొదటి ప్రపంచయుద్ధంకంటే భీకరంగా పోరు జరుగుతుంది. విపరీతమైన రక్తపాతం జరుగుతుంది.

ప్రశ్న– యుద్ధాన్ని నువ్వు ఎందుకు రానిస్తావు? పోరు జరగనిస్తావెందుకని?

జవాబు– సరదాకోసం

ప్రశ్న– నరమేధాన్ని ఎందుకు అనుమతిస్తున్నావు?

జవాబు– ఇది నా ఇచ్ఛ, నా అభిష్టం, నావెర్రి.

ప్రశ్న– స్థబ్దుగా ఎలా వుంటున్నారు? మాట్లాడవే?

జవాబు– నా యిష్టం .

బాబా సమాధానాలు కటువుగా వినిపించాయేమో భరూచా మహాశయాడికి తలతిరిగినంతయింది. ఏదో గొప్పగురువుని చూద్దామనివస్తే, భలే బాగా అయింది అనుకొన్నాడు. లేచినిలబడ్డాడు. 'వెళ్ళకు కూర్చో' అన్నారు బాబా. నే చెప్పేది వినే టైమ్ వుందా అని అడిగారు. ప్రొద్దుపోయాక ఇంకో రైలు వుంది. అందులోవెడతాను. ఇప్పుడున్న రైలు తప్పి పోయినా ఫరవాలేదు. మీరు చేప్పేది వినటానికి నేను రెడీ", అన్నాడు.

అతడిని బాబా ఇంకోగదికి తీసుకువెళ్ళారు. నౌసేర్వాన్ సాథా, రావ్ సాహెబ్‌లను కూడా ఆ గదికి రమ్మన్నారు. అనేక సంగతుల్ని చెప్పారు. సావధానంగా విన్నాడు. సందేహాలు దూరమయ్యాయి. మనస్సు పూరట చెందింది.

నవంబరు 22న బైలీ మండలిలో చేరాడు. అతను బాబాకు చిన్ననాటి స్నేహితుడు. పూనావాసి. తన మూటాముల్లె తీసుకొని మరీ వచ్చాడు. బైలీ మండలికి కొత్త వాడు కాదు. గతంలో చాలారోజులుపాటు బాబాతో ఉన్నాడు. ఎందుకనో వెళ్ళిపోయాడు. ఇప్పుడు తిరిగి వచ్చాడు. ***(సశేషం)***

## బాబా ట్రస్టుకు

**అవతార్ మెహెర్‌బాబా ట్రస్టుకు బాబా ప్రేమికులంధరూ తమ ఆర్థిక స్థోమతకు లోబడి ఉడుతాభక్తిగా తగిన సహాయం అందించవల్సిందని, శ్రీ ఎ. సుబ్రహ్మణ్యం, మెదక్ ఒక ప్రకటనలో తెలిపారు.**





# బూర్గుల
# ఆంధ్రా సెంటర్ నూతన అధ్యక్షులు

అవతార్ మెహెర్‌బాబా ఆంధ్రాసెంటర్ సభ్యులు ప్రత్యేకంగా విజయవాడలో ఏప్రిల్ 5న సమావేశమై నూతన అధ్యక్షులుగా శ్రీ బూర్గుల రామక్రిష్ణయ్యను ఎన్నుకున్నారు. అవతార్ మెహెర్‌బాబా ఆంధ్రా సెంటర్ 1953 నుండి, అంటే, బాబావారు భౌతికంగా మనమధ్యన ఉన్నప్పటినుండి చురుకుగా పనిచేస్తోంది. డా॥ ధనపతిరావు నాయుడు తొలి అధ్యక్షులుగా ఉన్నారు.

కాగా, 1966లో ఆంధ్రా సెంటర్, నూరుమంది గవర్నింగ్ సభ్యులతో రిజిస్టరయింది. డా॥ ధనపతిరావు నాయుడుగారి మరణానంతరం శ్రీ చింతా సర్వారావుగారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. అనంతరం ఆయన కుమారుడు శ్రీచింతా సాయిబాబా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు.

అయితే, అవతారుని ఆంధ్రా సెంటర్ కార్యకలాపాలు విస్తృత పరచాలని, అవతారుని నామ, సందేశాల వ్యాప్తికై ఉద్దేశించిన **అవతార్ మెహెర్** మాసపత్రికను మరింత పటిష్టవంతంగా ప్రచురించాలని, నూతన కార్యవర్గ **ఎన్నిక– ఎంపిక** చేసుకోవాలని చాలాకాలంగా పెద్దలు పలువురు ఆలోచనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఏప్రిల్ 5న విజయవాడలో ప్రత్యేకంగా సమావేశమై శ్రీ బూర్గుల రామక్రిష్ణయ్యను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆంధ్రా సెంటర్ నియమ నిబంధనలు – బై లాస్ ప్రకారం – ఆంధ్రాసెంటర్ అధ్యక్షులవారిని మాత్రమే సభ్యులు ఎన్నుకుంటారు. ఎన్నికైన అధ్యక్షులు సమర్థులైనవారిని, తమకు అనుకూలురిని కొందరిని కొన్ని పదవులకు నామినేట్ చేసుకుంటారు. **ఈ నేపథ్యంలో ....**

శ్రీ రాఘవులు – గౌరవ సలహాదారుడు మరియు కార్యదర్శి,

శ్రీ మెహెర్ ప్రసాద్ రాజు – కార్యదర్శి

శ్రీ టి.వి.సుబ్బారావు– జాయింట్ సెక్రటరి మరియు కోశాధికారి

శ్రీ ఎం.వి.ఆర్.కె. బాలాజీ– ఎడిటర్, అవతార్ మెహెర్ మాసపత్రికలకు

నామినేట్ చేసినట్లు శ్రీ రామక్రిష్ణయ్య తెలిపారు. ఎగ్జిక్యూటివ్ సభ్యుల ఎంపిక త్వరలో జరుగుతుందని ఆయన అన్నారు.

# బాటసారులు

## ఆలీషా

"ఈ పసివానివలె ఎవరైతే నమ్రత గలిగి విధేయుడుగునో స్వర్గ రాజ్యమునందు అతడే అందరికంటే ఘనుడగువు." **- సెంట్ మాత్యు XVIII**

బాబాతో అనేక విధములుగా సంబంధము కలిగినందుననేగాక, జమాలీ రకపు మస్తు అనుటకు చక్కని దృష్టాంతమగుటచేత, పంచమ భూమిక యందున్న ఈ ఆనందకరమయిన మస్తు యొక్క చరితము చాలా ముచ్చటగా నుండును. ఇతనికి సిగరెట్లన్నచో మహాప్రీతి. అయినా అతనిది చాలా శాంతస్వభావము. ఎంతో విధేయుడుగా నుండును. చూచుటకు పైకి ఒక బొమ్మలా కనుపించును. దేనికీ ఎదురు తిరగడు. చిన్న బిడ్డవలె అమాయకత్వముతో నుండును. ఇంట్లుండుట తెచ్చిపెట్టుకున్న కృత్రిమమైన స్వభావముకాదు. అది అతని నైజము. బాబా అతనిలో ఉన్న ఈ సద్గుణమును గురించి అతని అంతరంగపు సౌమ్యతకు ఇది బాహ్యచిహ్నమని తరచుగా మాకు చెప్పుచుందురు.

ఆలీషా సుమారు 25 సంవత్సరముల క్రితము ఇంకొక మస్తుతో కలిసి చెరియొక పిడతచేతిలో పుచ్చుకొని అహ్మద్‌నగరము వచ్చెను. వచ్చినరోజున వారు సర్జేపుర ధర్మశాలలో దిగిరి. కొన్ని రోజుల తరువాత ఆరెండో మస్తు వెడలిపోయెను. తరువాత అతడు అహ్మద్‌నగరములో కనుపించలేదు. మొదట కొద్దిరోజులున్నూ ఎక్కడో ఒక మూల కూర్చొనియుండి ఆలీషా ఇప్పుడు ధర్మశాలలో ఒక మధ్యప్రదేశం ఆక్రమించెను. కొన్ని మాసముల యనంతరము ప్రజలు అతనిని గౌరవించసాగిరి. ఇష్టమున్న వారు అతని ముందట పాటలు పాడుచుండిరి. కొంతమంది గృహస్థులు అతనికి కావలసిన పదార్థములను ఇచ్చుటుండిరి. అహ్మద్‌నగములో బస్సుల నడుపుట ఒక లాభసాటి వ్యాపారం కాగానే అన్ని బస్సులు ఈ ధర్మశాలకెదురుగానున్న దుమ్ములో కూడుకొని ఉండే మైదానంలో వచ్చి ఆగిపోవుచుండెడివి. తరువాతి సంవత్సరములలో ముఖ్యముగా ఈ బస్సు డ్రైవర్లకు ఆలీషా చాలా యిష్టుడయ్యెను. భారతదేశంలోని బస్సు డ్రైవర్లు కండక్టర్లు సాదారణంగా మోటుమనుష్యులయి యుంటారు. ఎందుచేతనంటే వారు తమ సేవాకార్యనిర్వహణలో ఒకరోజు రాత్రి ఒక ఊరిలో నిద్రపోతే మర్నాటి రాత్రి ఇంకొక ఊరిలో గడపవలసివచ్చుచుండును. వారి సాంప్రదాయములు తరచుగా గౌరవనీయులగు గృహస్థులను బోలియుండవు. అందువలన వారి వృత్తి అపఖ్యాతికి లోనయియుండును. నైతికంగా వారి ప్రవర్తనము సందేహాస్పదమయినా వారి





హృదయములు మంచివి. ఎంత అనాగరికులైన దుష్టులయినను చాలామంది సాధుపురుషులనిన ఒక కనికరపు రేఖ కలిగివుందురు. అటువంటి వారిచేతనే ముఖ్యంగా ఆలీషా గౌరవింపబడుచుండెను. పూర్వం ఇటువంటి పాపులే క్రీస్తుకు అండగా నిలిచిరిగాని పురోహితులు, పూజారులు ఆయనను సిలువవేయుటకు కుట్రపన్నిరి.

ఆలీషా గురించి నాకు ఏమి వ్రాయాలో తోచకుండా ఉన్నది. ఆయన ఒక శాంతపురుషుడు, అటువంటి నెమ్మదస్తులు గురించి చెప్పుటకు ఎక్కువగా ఏమీ వుండదు. ఒక గదిలోనే ఉండి వీలయితే ఒక కుర్చీలో ఆసీనుడై రోజంతా ధూమపానం చేయడం అంటే ఆయనకి మహాయిష్టం. అతని హావభావాలు సరిగా జమాలిమస్తును పోలియుండును. గాలిలోను నేలమీదను తన తొడలమీదను చేతులతో ఏవో వింతైన విధంగా గుర్తులు పెట్టుచుండును ఏవో ఉత్తరాలు వ్రాయుచున్నట్లు, ఏవో అస్పష్టంగా సంక్షిప్తంగా వ్రాయుచుండును. తనలోతాను గొణుగుచుండును. ఏదయినా ప్రశ్న అడిగితే మొదట కొన్ని క్షణాలు ఊరుకొని దానికేమి జవాబు అక్కర్లేదన్నట్లు అడిగిన ప్రశ్న ప్రతిమాట తిరిగి తాను ఉచ్చరించి అడిగినవానికి ఆశాభంగము చిరాకు గలిగించును. అతని కంఠస్వరము, నెమ్మదిగా మృదువుగా, దయతో కూడియుండును. మాటలాడుచునే మందస్మితము చేయుచుండును సాధారణ మానవులు అతని మాటలలోతాత్పర్యము గ్రహించలేరు. క్రియాపదములకు రూపభేదములన్నీ ఏకరువు పెట్టడం అలవాటు. అందులో బోల్నా (మాటలాడుటకు) అనుమాట అతనికి ఇష్టమైనది. అనేకమారులు ఈ విధంగా అనుచుండెడివాడు. "బోల్తాథా, బోల్నేకోలగా, బోలావుకే..." దీనికర్థం అతనికే తెలియాలి. మామూలుగా దాని అర్థం "ఆయన మాటలాడుచుండెను- ఆయన మాటలాడ మొదలిడెను. ఆయన మాటలాడివేసెను".

ఒకప్పుడుమహాబలేశ్వర్‌లో బాబా ఎదురుగా నిలబడి యిలా అనడం నాకు జ్ఞాపకమున్నది. బోలేంగే. "బోలేంగే. కబ్ బోలేంగే మాలుమ్‌నహీ" ఆయన మాటలాడును- కాని ఎప్పుడు మాటలాడునో నాకు తెలియదు) బహూశా బాబా మౌనభంగము గురించే ఈ మాటలు అనియుండవచ్చును. అయినా మస్తుల మాటలకు ఇదమిద్ధమని అర్థంచెప్పుట కష్టం. ఏలాగయినా అనుకోవచ్చును.

మస్తులతో ఆయన ఏమిపని సాగించకోనునో బాబా ఎప్పుడూ చెప్పడు. కావున ఆయన ఎందుకు ఆలీషాను అంత తరచుగా తనవద్దకు పిలిపించుకొనునో చెప్పుటకష్టం. అందులకు కారణం అనూహ్యం. ఆలీషాను చాలా సహాయకారిగా మాత్రం బాబా తలచుచుండెనని విశదము. 1943లో ప్రథమ సమాగమము లగాయతు 1947 జూలై ఆఖరు వరకు ఆలీషాను వేర్వేరు సమయములందు ఇరువది పర్యాయములు బాబా పిలిపించి యుండెను. ***(సశేషం)***

# మల్లాది గోపాలకృష్ణమూర్తి



మా తండ్రిగారైన శ్రీ మల్లాది గోపాలకృష్ణమూర్తి మార్చి 10న బాబాలో ఐక్యమయ్యారు. ఈ విషయమై మెహెరాబాద్ నుంచి బాబాట్రస్టు చైర్మన్ శ్రీ భావూ కల్చూరి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ పంపిన సందేశాన్ని యధాతధంగా ప్రచురిస్తున్నాం. దయచేసి పరిశీలించగలరు. అలాగే విశాఖ నుండి శ్రీ త్రినాథ రథో గారు తదితరులు తమ సంతాపాన్ని తెలియజేసారు. అందరికీ పత్రికాముఖంగా కృతజ్ఞతలు, జై మెహెర్‌బాబా తెలియజేసుకుంటున్నాం.

**– ఎడిటర్**

## May Beloved Baba kiss your father

***Bhau Kalchuri <bhauji@mail.ambppct.org> 13 March 2009 19:51***

*Beloved Avatar Meher Baba Ki Jai!*

***To: Malladi Ramarao Date: Friday, 13 March 2009***

*Subject: May Beloved Baba kiss your father*

*My dearest Ram Singh Kalchuri,*

*I received the information of your father's passing away and it is good that he passed away at the age of 82. I'm still 83 and I'm surviving, but my time is coming close. Your dear father Gopala Krishna Murthy joined Baba on March 10 the day of Id-E-Milad. Good that he joined Baba that day, and I know that day.*

*There are so many ceremonies after passing away and it goes on and on. But anyway, he joined Baba and he will come back soon and take part in His Universal Manifestation, when the world comes to Him.*

*I'm also very happy that your mother was running the Baba Women's Center at your home town Narasaraopeta.*

*May Beloved Baba kiss your father and send him back immediately to take part in His Universal Manifestation and make him a really very close Baba Lover.*

*BHAU*





# మెహెర్‌స్థాన్‌లో రెండ్రోజుల జాతీయ మెహెర్ ప్రేమిక సహవాస్

**(మా ప్రత్యేక బృందం)**

కొవ్వూరు, మెహెర్‌స్థాన్‌లో రెండు రోజుల జాతీయ మెహెర్ ప్రేమిక సహవాస్ అత్యంత ప్రేమపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది. మీకు తెలుసా? మెహెర్‌బాబా స్వయంగా 5 చోట్ల బాబా సెంటర్లు ప్రారంభించారు. అవి,

1. **డెహ్రాడన్** – మెహెర్ మాఫీ
2. **హమీర్‌పూర్** – మెహెర్‌పూరి
3. **నౌరంగా** – మెహెర్ ధాం
4. **మహేవా** – మెహెర్‌స్థానా
5. **కొవ్వూరు** – మెహెర్‌స్థాన్.

అందరూ కొవ్వూరు, మెహెర్‌స్థాన్‌ని కోడూరి కృష్ణారావుగారు కట్టించారని అనుకుంటారు. మెహెరాబాద్‌లోని బాబా సమాధి మాదిరిగా మెహెర్‌స్థాన్‌ని మెహెర్‌బాబా స్వయంగా నిర్మించుకున్నారని కోడూరి కృష్ణారావుగారి కుమారుడు కోడూరి ప్రసాదరావు ఈ ప్రేమిక సహవాస్‌లో మాట్లాడుతూ అన్నారు. మెహెర్‌స్థాన్ నిర్మాణ విషయంలో మా నాన్నగారే మొత్తం నిర్మాణ బాధ్యత చేపట్టాలని బాబా ఆదేశించారు. అంటే, బాబా మా నాన్నగార్ని మెహెర్ స్థాన్‌ని కట్టేందుకు వొక మేస్త్రీగా నియమించారన్నమాట. ఇందుకు సరైన స్థల నిర్ణయం కూడా బాబానే చూశారు. అంతేకాదు, నిర్మాణ సమయంలో ఎన్నో ఆర్థిక వొడిదుడుకులనుంచి ఆయనే ఆదుకున్నాడు. మెహెర్‌స్థాన్ పనులన్నీ పూర్తయ్యాయి. ప్రారంభోత్సవానికి సిద్ధం అయ్యాం. జేబులో పైసలు నిండుకున్నాయి. చాలామందికి ఈ విషయాలు తెలియవు. మా నాన్నగారు ఢీలా పడ్డారు. ఇంతలో మా గోదాముల్లో వున్న మర లాంచీల ఇంజన్లు కొంటామని కేరళనుంచి ఎవరో కొందరు అక్కడ పడవలు నడిపే వాళ్ళు వచ్చారు. ఆ ఇంజన్లు కొన్నందుకు 15 వేల రూపాయలు వారిచ్చారు. ఆ పైకంతో ఎంతో వైభవంగా మెహెర్‌స్థాన్ ప్రారంభోత్సవం జరిగింది. ఇది ఆనాటి మాట. ప్రస్తుతం అప్రస్తుతంకాదని మీ అందరి ఎదుట ధైర్యంగా అవతారుని లీలావిశేషంగా చెప్పుతున్నా నన్నారు. మెహెర్‌స్థాన్ నిర్వహణ గురించి కూడా బాబా సృశిస్తూ, ఇక్కడ పూజారుల నియామకం వద్దన్నారు. బాబా విగ్రహం పాలరాయితోనా లేక పంచలోహాలతోనా అనే ప్రశ్న వచ్చినప్పుడు, బాబా పంచ లోహ విగ్రహాన్ని సూచించారని కోడూరి ప్రసాద్ వివరించారు. వొక సందర్భంలో మేం పూనేలోని గురుప్రసాద్‌లో వుండగా, బాబా ఏమన్నారో వివరిస్తూ, **ప్రపంచం అంతా మాయ. మెహెర్‌స్థాన్ కూడా మాయ. కానీ, నేను మెహెర్‌స్థాన్‌లో**

**వుంటాను కనుక అది మాయకాదు** అన్నారని ఆనాటి విషయాలు కళ్ళకు కట్టినట్లు కోదూరి చెప్పారు. పవిత్ర పావన గోదావరీ నదీతీరానగల మెహెర్‌స్థాన్‌లో జరిగిన ప్రేమిక సహవాస్‌లో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని హమీర్‌పూర్‌వాసులు, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలనుండి ఎందరో బాబా ప్రేమికులు ఈ రెండురోజుల సమావేశంలో పాల్గొన్నారు. భజనలు చేశారు. నాటికలు ప్రదర్శించారు. చిన్నారులు నృత్యమాడారు. పలువురు పెద్దలు ప్రసంగించారు. సుమారు మూడువేలమందికి పైగా పాల్గొన్న ఈ రెండు రోజుల సమావేశం రెండు క్షణాల్లా గడిచిపోయాయని సహవాస్‌లో పాల్గొన్న బాబా ప్రేమికులు పలువురు పేర్కొన్నారు.

**బాబా ఏమన్నారంటే – హమీర్‌పూర్ నా హృదయం అన్నారు. ఆంధ్రులు నా మస్తిష్కం అన్నారు.** ఈ ఇరువురి అపూర్వ కలయిక కొవ్వూరులోని మెహెర్‌స్థాన్‌లో ఏప్రిల్ 11,12 తేదీలలో దివ్యంగా జరిగింది. ఈ విషయాన్నే బాబా ప్రేమికులు శాలిగ్రాం శర్మ, హమీర్‌పూర్, క్లుప్తంగా చెప్తూ చాలాకాలం బాబా పాశ్చాత్యులకు, మనవారికీ విడివిడిగా తన సందేశాలు, ఆదేశాలు ఇచ్చేవారు. ఆ తర్వాత 1962లో బాబా ఈస్ట్ – వెస్ట్ సమావేశాన్ని పూనేలో నిర్వహించారు. ఇరువుర్నీ వొకచోట సమావేశపరిచి, అందరికీ వొకే విధానం అవలంభించారన్నారు. బాబావారు అభివర్ణించినట్లు ఇన్నాళ్ళకు ఆంధ్రులు – హమీరుపూర్‌వారు వొకచోట కలిసే అవకాశం అవతారుడు కల్పించాడని శాలిగ్రాం శర్మ అన్నారు. ఇదంతా అవతారుని ప్రణాళిక అన్నారు. అవతారుడు అన్నివేళలా మన వెన్నంటివుంటాడని ఆయన అన్నారు. శాలిగ్రాంజీ తనగురించి అన్నట్లు చెప్తూ, భగవదన్వేషణలో భాగంగా తాను హిమాలయాలకు ప్రయాణమయ్యానన్నారు. రైల్లో వొక గ్రుడ్డివాడూ సన్యాసి తారసపడి, హిమాలయాల యాత్ర దుర్లభమని తనకు నచ్చచెప్పి, తనని తిరిగి ఇంటి ముఖం పట్టేలా చేశాడన్నారు. ఆ తర్వాత చదువు పూర్తిచేసుకుని అలహాబాద్‌కు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉద్యోగంలో చేరేందుకు వెళ్ళాను. ఆ తర్వాత హమీర్‌పూర్‌కు బదిలీ అయ్యింది. అక్కడ కొందరు బాబా ప్రేమికులైన లాయర్లతో పరిచయమయ్యింది. క్రమేణా బాబా సాహిత్యం చదివే అవకాశం లభించింది. మెహెర్‌బాబా సామాన్యుడు కాదనుకున్నాను. 1961 మే 15న మెదటిసారిగా మెహెర్‌బాబాను పూనేలో గురుప్రసాద్‌లో దర్శించుకున్నాను. **బాబా నాకేసి చూస్తూ ఏం కావాలి ? అడగమన్నారు. నిజాయితీగా భగవంతునికి అర్పణ కావాలని కోరాను.**

**కట్టెని పూర్తిగా గుల్లచేస్తేగాని వాయిద్యానికి పనికిరాదు. అలాగే, ఈ శరీరం నిష్కామంగా గుల్ల కావాలి. అప్పుడే భగవంతునికి అర్పణ కాగల్గుతావన్నారు. మళ్ళీ బాబా – నీ కేం కావాలి ? అని తిరిగి ప్రశ్నించారు. నీకు సర్వార్పణ అయ్యేందుకు నిజాయితీ, విధేయత, ఓర్పు,. ప్రేమ అలవడేలా దీవించమని వినమ్రంగా వేడుకున్నాను. బాబా తన కుడిచేతిని పైకెత్తి అభయం ఇచ్చారు. దేవుడు నీ కోరిక విన్నాడని బాబా అభయం ఇచ్చారు. తన**





**ప్రసంగం ముగిస్తూ, ఆది మధ్యాంతరహితుడైన బాబాని నమ్మి నిరంతరం ఆయన ధ్యాసలో వుండటమే మనకు రక్షణ అని శాలిగ్రాం అన్నారు.**

మెహెరాబాద్‌లోవుంటున్న గీతారాం, అలోక్ శ్రీవాత్సవ తదితరులు తమ అనుభవాలు చెప్పారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు**

అవతారుని సప్తవర్ణ పతాకాన్ని శాలిగ్రాం శర్మ అవిష్కరించారు. శ్రీమతి జానకీ దేవి నిగం, కోదూరి దంపతులు బాబా విగ్రహానికి పుష్పమాలలు వేశారు. **చరితార్థ పుణ్యక్షేత్రం – మెహెర్‌స్థాన్** పేరిట చక్కని నృత్య రూపకాన్ని మెహెర్ విద్యావిహార్, శ్రీకాకుళం ప్రదర్శించారు. 1954లో అవతారుని షష్ఠిపూర్తి, కొవ్వూరులో బాబా దర్శనం, కోదూరిచే మెహెరస్థాన్ నిర్మాణం, చక్కని ఆహార్యంతో ఈ నృత్య రూపకంలో కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. సి.వై. చింతామణి, విజయనగరం రచనతో, వి. కామేశ్వరరావు వ్యాఖ్యానంతో నృత్యరూపకం అందరినీ అలరించింది.

**మధుర ప్రేమ నాటికలో** డి. శ్రీనివాసరావు, మెహెర్ ప్రభాకరరావు– శ్రీకాకుళం,

**నాటి మస్తుల బాబా –** చిన్ని నాటికలో మెహెర్ బుజ్జి, మెహెరాబాద్, **మెహెర్ లీలలు నాటికలో** విశాఖ సెంటరువారు చక్కగా నటించారు.

చెన్నై సెంటరు తరఫున శ్రీనిబాబు ఆధ్వర్యంలో పలు నృత్యరూపకాలు ప్రదర్శించారు. **డోంట్ వర్రీ ... ., నీ నామం పలికించరా...., ఆనందం పరమానందం, అదిగో అల్లదిగో నృత్యం, బాబా ప్రియతమా, మెహెర్ తిల్లానా..... వి. సుప్రజ వ్యాఖ్యానంతో.. చక్కగా ప్రదర్శించారు.** తమిళనాడుకు చెందిన 10 మంది మహిళలు, పురుషులు తలపై బాబా చిత్ర పటాలు, సప్తవర్ణ జెండాలు చేతబట్టి, చిన్నారుల తలలపై దీపపు కుందులతో ఆహూతులను అలరించారు. గోపీ బృందం బాబా కీర్తనలు ఆలాపించారు. హమీర్‌పూర్ బృందం భజనలు, కవ్వాలీలుతోపాటు ఏప్రిల్ 12న నిర్వహించిన నగర సంకీర్తన కార్యక్రమం అత్యద్భుతంగా కొనసాగింది. సుమారు 2000 మంది, నాలుగు కిలో మీటర్ల పొడవున, మల్లిక్ బృందం బాబా నామం బిగ్గరగా ఆలాపనలతో కొవ్వూరు నగరం మారుమోగింది. మరో ఏడాది కాలం స్థానికులు మరచిపోని రీతిలో నగర సంకీర్తన కొనసాగింది. పి. యస్. కె. శర్మ, సన్యాసిరాజు, యం. పనసప్ప, తోట నాగేశ్వర రావు, ఏ.యస్. జగన్నాధం, బి. రామక్రిష్ణయ్య పభృతులు కార్యక్రమాన్ని రసవత్తరంగా నడిపించారు.

ప్రసాద్ రాజు, నారాయణరావు తదితరులు విచ్చేసిన బాబా ప్రేమికులకు చక్కని ఆతిథ్యం ఏర్పాట్లు చేశారు.

## మా మాటలు ఆకుపచ్చని అడ్రస్సులు

జీవిత సభ్యత్వం మొత్తంలో సగం అంటే రూ.500/- మాత్రం చెల్లించిన వారందరికీ ఆకుపచ్చని రంగు అడ్రస్సు స్లిప్పులు అంటించి సుమారు నూరుమందికి మెహెర్‌బాబా సంచికలు పంపుతున్నాం. దయచేసి ఆయా సభ్యులు తమ రెండవ విడత రూ.500/- కూడా పంపి సహకరించవల్సింది.

జీవిత సభ్యత్వం చెల్లింపుల్లో భాగంగా ప్రతినెలా క్రమం తప్పకుండా సుమారు పది మందికిలోపు తమ నగదును రూ.1000/- లేదా రూ.500/- మెహెర్‌బాబా సంచికకు పంపుతున్నారు. అలా చెల్లించిన నగదును ఆంధ్రాబ్యాంకులో ఫ్లెక్సి ఫిక్సడ్ డిపాజిట్‌లో జమ చేయడమౌతోంది.

ఈ విషయం బాబా ప్రేమికులందరికీ తెలుసు. ఐతే, ఇటీవల నూతనంగా ఆంధ్రాబ్యాంకులో చేసిన కంప్యూటర్ నెట్‌వర్క్‌లో ఫ్లెక్సిఫిక్సడ్ అకౌంట్స్ లెక్కలు సక్రమంగా రావడం లేదని కావున ఈ అకౌంట్‌లో వేసిన జమలన్నీ విత్‌డ్రాచేసుకుని బ్యాంకర్స్‌చెక్ తీసుకోవల్సిందని సంబంధిత బ్యాంకు అధికారులు తమ సలహాగా సూచించారు. బ్యాంకు అధికారుల సూచనల మేరకు ఫ్లెక్సిఫిక్సడ్ అకౌంట్‌ను క్లోజ్ చేసి, మరో జాతీయబ్యాంకులో నిల్వ చేయాలన్నది ప్రతిపాదన. సభ్యులు తమ అభ్యంతరాలు ఏమైనావుంటే త్వరలో పంపవల్సినదిగా మనవి.

## మనవి

**ఎర్ర అక్షరాల అడ్రస్సులతో** గత ఆరునెలలుగా మెహెర్‌బాబా సంచికలు సుమారు 200 మందికి పైగా పంపుతున్నాము. వాటినన్నింటినీ ఏప్రిల్ 09 నుండి నిలుపుదల చేయడమైందని తెలియజేస్తున్నాం. ఆయా అడ్రస్సులు సరైనవో కావో? పుస్తకాలు సక్రమంగా బట్వాడా అవుతున్నాయో? లేదోనన్న మీమాంశ కూడా మాకు కల్గింది. మీ అడ్రస్సు స్లిప్పులు సరిచూసుకుని, వాటిలో ఏమైనా తప్పొప్పులుంటే మాకు తక్షణం తెలియపరచవల్సింది. పోస్టలు పిన్‌కోడ్ కూడా తెలియజేయవల్సింది. మాఅడ్రస్సు : ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్‌కాలనీ , సికింద్రాబాద్-500 087 ఫోన్: 99595-53218, ఇమెయిల్: krishnanandm@yahoo.com

## చి॥ మెహెర్ శ్రీనివాసరావు వివాహము

చి॥ మెహెర్ శ్రీనివాసరావు వివాహము చి॥ల॥సౌ॥ దుర్గా వసుంధరతో శ్రీ కొల్లా వీరాస్వామి కళ్యాణ మండపం, టి.నగర్, చల్లపల్లివారి వీధి, శ్యామల టాకీస్ వెనుక, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లాలో 10.04.2009, శుక్రువారం రాత్రి 12.19ని॥కు





జరిగినట్లు యాతం సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్యామల తెలిపారు. బాబా ప్రేమికులు అనేకమంది హాజరయ్యారు.

## భావూజీ అమెరికా యాత్ర

అవతార్ మెహెర్‌బాబా ట్రస్ట్ ఛైర్మన్ శ్రీ భావూ కల్చూరీ ఏప్రిల్ 25న మెహెరాబాద్ నుండి బయల్దేరి అమెరికా వెళ్తున్నారు. ఆయన అమెరికాలోని మెర్టిల్‌బీచ్, లాస్ ఏంజల్సు తదితర బాబా సెంటర్‌లలో అవతారుని సందేశాలు వినిపించనున్నారు. జూలై 13న ఆయన తిరిగి మెహెరాబాద్ వస్తారు.

## చల్లపల్లి

అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవములు ఫిబ్రవరి 1 నుండి 25 వరకు వైభవముగా జరిగినవి. ఈ కార్యక్రమములు పలువురు కార్యకర్తల గృహములందు, సెంటరు హాలు నందు జరిగినవి. వక్తలు గుంటూరు నుండి బి.వి.సుబ్బారావు గారు, ఏలూరు నుండి బాపిరాజుగారు, విజయనగరం నుండి అఘోరపతి గారు, సి,వై.చింతామణిగారు, చీరాల నుండి డి.ఎమ్.వి. విశ్వనాధశర్మగారు, విజయవాడ నుండి బి.హెచ్.కేశవరావుగారు మాసెంటరు సభ్యులు శ్రీ కె.మురళీ కృష్ణారావు గారు, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావుగారు ఎస్.సుమిత్రగారు, ఎమ్.దుర్గాప్రసాద్‌గారు, కె.సులోచనగారు ప్రసంగించిరి. సుమారు 3,500 మందికి అన్నదానం చేసితిమి. సాయంత్రం మహిళలచే పేరంటం తదుపరి అత్యంత వైభవముగా ఊరేగింపు జరిగినది.

## పెరికీడు సెంటరు

అవతార్ మెహెర్‌బాబా పెరికీడు సెంటరునందు అవతారుని 115వ జన్మదినవేడుకలు 10.02.2009 నుండి 25.02.2009 వరకు ఘనంగా జరిగాయి. ప్రేమికుల గృహములయందు కార్యక్రము జరుగుచున్నప్పుడు సో॥ బాలసీతాదేవిగారు, సో॥ సుబ్బలక్ష్మిగారు, సో॥ వేణుకుమారిగారు, సో॥ పూడి హేమలతగారు, సో॥ బాపిరాజుగారు సో॥ పూడిరాజుగారు ఉపన్యసించిరి. 25.02.2009 ఉ॥ 5 గంటలకు ఆరతి, 7 గంటలకు ప్రేయర్, 7.30 గంటలకు సప్తవర్ణపతాకావిష్కరణ డా॥ బొమ్మిసీతారామస్వామిగారిచే నిర్వహించబడెను. సాయంత్రం బాబా చిత్రపటంతో ఊరేగింపులో ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులయిరి.

***- రెడ్డి సింహాచలం, సెక్రటరి, పెరికీడు సెంటరు***

పునరపి

# సద్గురువు

బాబా శిష్యులు, ఆంగ్లకవి శ్రీ ఫ్రాన్సిస్ బ్రాబజాన్ ఆంగ్లేయమునకు
ఆంధ్రాభినయము (అనుమైనరాగము - రూపకాలంకారము)

రచన- బాల గోపాల భాస్కరరాజు

1. అవసరంబు తనకు లేక
అవతరించె నా కొఱకే,
అవసరంబు తనకు లేక
అవనినుండు నా కొఱకే
అవసరంబు తనకు లేక
అస్తమించు నా కొఱకే

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!

2. మాయలోనె నిదురబుచ్చు
మాయలోనె నిదురలేపు
మాయకు, అంధునిజేయు
మాయదాటు చూపునిచ్చు
మాయ నెఱుగజేయుటచే
మాయను దాటించురా।

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!

3. మందలించకుండ నాదు
మది లోపము లెఱుక జేయు
యత్న ప్రేరణములేక





అభిలాషను మేలుకొల్పు
అదితిరముగనుండ నెంచి
పదిలముతో గాచియుండు
నాయహ మంబర మంటక
నన్నదిమి బహూకరించు

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!

4. చలిగొన్నను వలువగప్పు
చలిదీరిన దీసివైచు
నాకువలెను తృప్తిజెందు
ఆకలిదప్పులకు తాను ;
కాని తాను నిదురవోడు
నేను నిదుర జెందినట్లు
సోమరి గాకుండ నన్నుల
ఏమరువక గాచియుండు

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో।

5. దైనందిన జీవితములో
తగు మానవుడో లె మెలగు
సులువుగ సంబరమందును
సులువుగానె, హానిజెందు
బాధానందములకు తా
బహు మీరిన వాడయ్యును
ఎవ్వరనుభవించలేని
ఎంతో బాధనుభవించు
బాధద్వార ప్రకాశించు
బ్రహ్మానందం బౌర!

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!

6. నుతులగనని లోకపిత
చూలెరుగని లోకమాత
సఖుడు సోదరుండాప్తుడు
సత్యమార్గా దర్శకుండు
ఆత్మదర్శనమె గాని
అన్యునెవని దర్శింపడు

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!

7. సకలజీవ గమ్యస్థలి
సత్యశోభ, సత్యపథము
ఎల్లతావులందు యున్న
ఏమార్గము ద్రొక్కనట్టి
ఆధ్యాత్మిక మార్గదర్శి
ఆయనంత పరమాత్ముడు

8. వాస్తవముగ నతడు శ్రేష్ఠ
పరమ సత్యమైనగాని
నా కంటికి నరునిగా
నామది సారళ్యముగా
నాహృది, మాటల కందని
నా దివ్య ప్రియునిగా
చిత్రముగనుదోచు, వాని
జేరదగును, పొందదగును

అతడెవరని యందువో?
అతడె సద్గురుండహో!





# అవతారుని జన్మస్థానం - డేవిడ్ ససూన్ ఆసుపత్రి

**(ప్రతాప్ ఆహిర్, పూనే పంపిన సమాచారం ఆధారంగా.....)**



1894 ఫిబ్రవరి 25న షిరీన్‌మాయి గర్భాన రెండవ సంతానంగా మెహెర్‌బాబా డేవిడ్ ససూన్ ఆసుపత్రిలోని వార్డు నంబరు 33-34 లో జన్మించారు. ఇది పార్శీయుల ప్రత్యేక వార్డు. ఇంతకాలం బాబా ప్రేమికులు తమకు వీలు చిక్కినప్పుడు బాబావారు జన్మించిన ఈ వార్డుకెళ్ళివస్తుండేవారు. బాబా 1969 జనవరిలో దేహత్యాగంచేశాక, ఈ వార్డును దర్శించుకునేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అయితే, ఇకపై ఈ ప్రాంతాన్ని సందర్శించడం వీలుకాదు. ఈ విషయం బాబా ప్రేమికులకి చాలామందికి ఇప్పటికే తెలుసు. ఎందుకయ్యా అంటే, ఆసుపత్రిలోని ఈ భాగంలో ఏడంస్తుల పెద్ద భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదించారు. ఇందుకోసం ప్రస్తుతం వున్న పాత బిల్డింగులన్నింటినీ కూలగొట్టబోతున్నారు. వారు ఆ పని చేపట్టేలోగా అన్నట్లు, పూనేలోని బాబా ప్రేమికులు ప్రతాప్ ఆహిర్ తదితరులు 2009 మార్చి 7న వొక ప్రత్యేక ప్రేమిక సహవాస్‌ని బాబా జన్మించిన 33-34 పార్శీ వార్డు ప్రాంగణంలో చేసారు. మెహెరాబాద్, అహ్మద్‌నగర్, పూనే సెంటర్లువారు సుమారు 1000 పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డేవిడ్ ససూన్ ఆసుపత్రి పూనే రైల్వే స్టేషన్‌కు దగ్గర్లో వుంది. ఈ ఆసుపత్రికి అనుబంధంగా మెడికల్ కాలేజికూడా వుంది. మహాత్మాగాంధీకి ఈ ఆసుపత్రిలో అపెండిసైటిస్ ఆపరేషన్ చేశారు. డేవిడ్ ససూన్, వొక గొప్ప వ్యాపారవేత్త. పార్శీయుడు. ఆసుపత్రి నిర్మాణం కోసం పెద్ద ఎత్తున భూరి విరాళం ఇచ్చాడు.

ఈ ప్రాంగణంలో నిర్మించే ఏడంస్థుల భవనంలో మెదటి ఫ్లోర్‌లో బాబావారి స్మృత్యర్థం వో గది కేటాయించగలమని ఆసుపత్రి వర్గాలు చెప్పాయి. అయితే, క్రింది అంతస్థులోనే బాబావారి కోసం కేటాయించాలని అటు ప్రభుత్వంతో, ఆసుపత్రి అధికారులతో బాబా ప్రేమికులు కొందరు సంప్రదిస్తున్నారు.

దేవిడ్ ససూన్ ఆసుపత్రికి 140 సంవత్సరాల చరిత్ర వుంది. 1968లో ఆసుపత్రి నూరు సంవత్సరాల వేడుకలు ఘనంగా జరుపుకుంది. ఆ సందర్భంగా మెహెర్‌బాబాను ప్రత్యేకంగా ఆహ్వానించారు. బాబావారప్పుడు కఠిన ఏకాంతవాసంలో వున్నారు. బాబా తన ప్రతినిధులుగా ఆదీ. కె. ఇరానీ, సరోష్, బాబా తమ్ముడు జాల్ భాయ్‌ని పంపారు. ఆ సందర్భంగా ఆసుపత్రివారి విన్నపం మేరకు ఇచ్చిన సందేశంలో

I give my blessings to the administrative medical and worker staff of this hospital in which I, the Deliverer of the world, was delivered to the world.

మరో సందర్భంలో ఆసుపత్రి వర్గాలకు సందేశం పంపుతూ....

To you who have gathered in the auditorium of the B. J. Medical College during the centenary celebration of the Sassoon General Hospital, Poona, to hear my ancient message of Love and Truth, I give my love blessings to realize your true selves so that you will know what is Real Knowledge, what is Real Power and what is Real Love.

అలాగే, బాబా తన సందేశంతో పాటు, ఆసుపత్రివర్గాలకు ఓ వెయ్యి రూపాయలు విరాళం కూడా పంపారు.

బాబా జన్మించిన వార్డు ప్రాంగణంలో పాలరాయి శిలాఫకం పై ఇలా రాసి వుంచారు.–

"Avatar Meher Baba was born in Sasoon General Hospital on 25th February, 1894".

బాబా ప్రేమికులు, ప్రముఖ ఆర్కిటెక్ట్ టెడ్ జడ్‌సన్, అమెరికా, మెహెరాబాద్‌లో వొక మెమోరియల్ జన్మదిన భవనం నిర్మించాలని, ఆ భవనానికి ససూన్ ఆసుపత్రిలో పడగొట్టిన వార్డు తాలూకా రాళ్ళు తీసుకొచ్చివినియోగించాలని ప్రతిపాదించారు.



ఇదేమో కానీ, మీరు కనుక సీరియస్‌గా ససూన్ ఆసుపత్రిలో బాబా జన్మస్థానం చూడాలనుకుంటుంటే, సమయం మించి పోలేదు. త్వరలో ప్రయాణం కట్టండి.





# జీవిత సభ్యత్వం

## 2009 మార్చి – ఏప్రిల్ నెలలో పంపిన వారి వివరాలు

| నెం. | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1 | మార్చి 09 | సి.హెచ్.రత్నకుమారి, నర్సరావుపేట | రు. 500.00 |
| 2 | మార్చి 09 | కె. భాస్కర్ రెడ్డి, కరీంనగర్ | రు. 1000.00 |
| 3 | మార్చి 09 | జి. శంకరయ్య, నిజామాబాద్. | రు. 500.00 |
| 4 | మార్చి 09 | డా॥ జ్ఞానకుమార్, నిజామాబాద్ | రు. 500.00 |
| 5. | మార్చి 09 | చలసాని పద్మావతి, చల్లపల్లి, కృష్ణాజిల్లా. | రు. 500.00 |
| 6. | ఏప్రిల్ 09 | ఆర్.వెంకటేశ్వరరావు, విశాఖపట్నం | రు. 500.00 |
| | | **మొత్తం** | **రు. 3,500.00** |

# జీవిత – వార్షిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/– (వెయ్యి రూపాయలు)
2. రెండు దఫాలుగా కూడా రూ.500/– చొప్పున చెల్లించవచ్చు.
3. వార్షిక సభ్యత్వం రూ.100/–
4. మీ అడ్రస్సులో పోస్టల్ పిన్‌కోడ్ తప్పని సరిగా వ్రాయవలసింది.

బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు. మాకు అందిన జీవిత సభ్యుల వివరాలు ప్రతి నెలా పత్రికలో ప్రచురిస్తున్నామని గమనించగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**
**యాప్రాల్, ప్లాట్ నెం.32, బాబాస్ హౌస్,**
**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్–500 087,**
**ఫోన్: 99595–53218.**

## రెడ్డిపల్లి సెంటర్

మండు వేసవి దృష్ట్యా విశాఖపట్నం జిల్లాలోని రెడ్డిపల్లి గ్రామంలో స్థానిక హైస్కూల్ దగ్గర "అవతార్ మెహెర్‌బాబా చలివేంద్రం" మార్చి 22న ప్రారంభించడమైందని ఈ కార్యక్రమంలో వి. భానుప్రసాద్, ఎన్.వెంకటరావు, సి.హెచ్.సోమేష్, ఎన్. మెహెర్ నర్సింగ్ తదితర బాబా ప్రేమికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.